WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 20, 2025 | సంపుటి - 21 | సంచిక 183 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

• ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్

• వైద్య పరీక్షల కోసం తరలింపు



**ఫ్లోరిడా :** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడిరది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. 02

# మొత్తం బడ్జెట్ రూ.. 3,04,965 కోట్లు



## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

### పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

## ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

*ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం.*

**హైదరాబాద్, మార్చి 19 ( నినాదం):** 02

తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు– కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు– ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మీ పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు– ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు.

## ప్రజా రంజక బడ్జెట్

• మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నినాదం:** ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క లకు బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిందని, తమ ప్రభుత్వంలో విద్యా, వైద్యం , పరిశ్రమల ప్రోత్సాహానికి,మహిళా ఆర్థిక వృద్ధి ,సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు.



2

## సంక్షేమం-అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్



• రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, నినాదం:** సంక్షేమం అభివృద్ది రెండు కండ్లలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన బడ్జెట్

మంత్రి కొండా సురేఖ



2

**హైదరాబాద్ నినాదం:** యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.

## బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

• పొంతన లేని కేటాయింపులతో గారడీ

• 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

• కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి వీక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్.



**హైదరాబాద్, (నినాదం):** 02

బడ్జెట్ పేరుతో ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు– స్పష్టంగా కన్పిస్తోందని బండి సంజయ్ అన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

- నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
- అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్ప
- బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్

**ఒక్క మాటలో**

**ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప.** 02



**హైదరాబాద్, (నినాదం):** గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా



## బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు..

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

## అబద్దాలతో నిండిన బడ్జెట్

వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, నినాదం:** 02

తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు.



## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

2






## బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మార్చి 23 నుండి 48 గంటల నిరసన

**ప్రభుత్వ రంగ బ్యాంకులలో సిబ్బంది కొరత మరియు ఇతర కీలక సమస్యలపై మార్చి 23 అర్ధరాత్రి నుండి మార్చి 25, 2025 అర్ధరాత్రి వరకు దేశవ్యాప్త సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు.ఎఫ్.బి.యు)పిలుపు** 10

**హైదరాబాద్, నినాదం:** ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలలోని సిబ్బంది కొరత మరియు ఇతర కీలక సమస్యలపై మార్చి 23 అర్ధరాత్రి నుండి మార్చి 25, 2025 అర్ధరాత్రి వరకు 48 గంటల పాటు దేశవ్యాప్త సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు.ఎఫ్.బి.యు )పిలుపునిచ్చింది.

## హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

: కమిషనర్ ఏవీ రంగనాథ్



వివరాలు 2లో..

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో యూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

02





# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**

అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవ కాశాలు కల్పిస్తున్నదని వెల్లడిరచారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు– చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్‌ఆర్ ఫేజ్–2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్–2 ద్వారా హెచ్‌ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు– కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం– నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ–లో ఏఐ సిటీ–, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ–, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ–, ఎలక్ట్రిక్‌పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ– రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ– రూ.24,439 కోట్లు, విద్యాశాఖ– రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ– రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ– రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం– రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి– రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ– రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ– రూ.3,527 కోట్లు, ఐటీ– రంగం– రూ.774 కోట్లు, విద్యుత్ రంగం– రూ.21,221 కోట్లు, వైద్య రంగం– రూ.12,393 కోట్లు,పురపాలక రంగం– రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ– రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ– రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం– రూ.775 కోట్లు,క్రీడలు– రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం– రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ– రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు– రూ.56,084 కోట్లు, రైతు భరోసా– రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి– రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ– రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ– రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా– రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం– రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.


IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE – CUM- III ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL – MALKAJGIRI DISTRICT. AT: KUSHAIGUDA

O.S. NO.163 OF 2025

BETWEEN:
KASULA SAMATHA Wife of K.MAHESH ... PLAINTIFFS

AND

THE TAHSILDAR KEESARA MEDCHAL- MALKAJGIRI DISTRICT AND OTHERS ... DEFENDANTS

TO,
ALL CONCERNED .... DEFENDANTS

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for declaration of legal heirs of deceased Meenampally Lakshmi who died intestate on 18-12-2015 due to ill health by leaving behind the Plaintiffs as her Legal Heirs as the above suit is pending before this Hon'ble Court at III Additional Junior Civil Judge, Medchal-Malkajgiri District at Kushaiguda and the said matter is posted on 03/04/2025. If any person/persons are having any claim or objection, then they may appear before the above said Hon'ble court on the said date at 10:30 AM either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

SCHEDULE OF PROPERTY

All that the semi- finished house on Plot No. 46 part (North side), in Sy. Nos. 191 and 192, admeasuring 152 Sq. Yards or 127.07 Sq.mtrs, which total plinth area 1138 Sft R.C.C., Situated at Rampally Village ,Nagaram Muncipality, Keesara Mandal, Medchal- Malkajgiri District. , and bounded by :- NORTH : EXISTING HOUSESSOUTH : 25 WIDE ROAD, EAST : 20 WIDE ROAD, WEST : PLOT NO.46 PART

// BY ORDER OF THE HON'BLE COURT
M/s. MUKESH AGARWAL
NELLUTLA RAKESH
Y.SESHAGIRI
ADVOCATES
Office#5-3-28.Rampally(V)Nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District
Contact# 9866167575


## ప్రజా రంజక బడ్జెట్

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలను పెంచడానికి ఇటీవల ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రత్యేక నిధులు కేటాయించామని, బీసీ సంక్షేమం,ఆర్టీసీకి అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,సన్న వడ్లకు బోనస్ కి నిధులు కేటాయించి తమది రైతు ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించడానికి ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కి భారీగా నిధులు కేటాయించిందని, అధునాతన సాంకేతిక శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని మంత్రి అన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో డా,, బి ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం శుభపరిణామని, గిరిజనాభివృద్ధి కోసం రాష్ట్రంలో మొదటిసారిగా ఇందిరా గిరి జల వికాసం ప్రత్యేక పథకం ప్రారంభించడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆనందం వ్యక్తం చేశారు.

## సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్

అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ 2025–26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయం. ఇవేగాక వివిధ సందర్భాలలో ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయం అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు 3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌లను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన బడ్జెట్

సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఈ రోజు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందన్నారు. ఒక వైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ... రాష్ట్ర బడ్జెట్ దిశా నిర్దేశం చేసేలా ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని... ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందన్నారు. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయమని, సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుందని, సురేఖ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క గారికి.... శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు గారికి ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు

## బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు– అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

60 వేల కోట్లు– అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు–క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ– కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు– ఉందని కేటీ–ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు– పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ–లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు– కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ–లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.



# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు– తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు– బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు– ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ– ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు–. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు– కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు– కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

## హైకోర్టులో సిఎం, కెటిఆర్‌లకు ఊరట

హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ–ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

### హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**: కమిషనర్ ఏవీ రంగనాథ్**

హైదరాబాద్ :

హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.




## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండిరగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండిరగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ– సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండిరగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నాసా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు– సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు– చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

## అబద్ధాలతో నిండిన బడ్జెట్



హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు–లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో అందాల పోటీ–ల కోసం రూ.250 కోట్లు– కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు–గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు– డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు– దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా–యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు.

## बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — ప్రకాష్ నగర్ బ్రాంచ్

ఇం.నెం. 30/ఎ, 1-8-616/1, బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఎదురుగా, ప్రకాష్ నగర్, ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును "ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | భాగ్యరాజ్ దొప్పలపూడి, ఇం.నెం. 15-23/2, ఫ్లాట్ నెం. 103, రోడ్ నెం. 5, మనూస్ హైట్ అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్-501401. | మొత్తం బకాయిలు: రూ. 6,44,538/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: Motor Car (HATCHBACK) Vehicle Make & Model: TATA PUNCH ACC 1.2 MT BSVI FUEL: PETROL REG. NO. TS08JD3494 CH. No: MAT634003NPFN9894 E. No: REVTRN10FXXM93128 Model/Date of Registration: 14/07/2022 Colour: ORC_WHITE MFG Month/Year: 06/2022 | రూ. 6,20,000/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | రూ. 62,000/- (రూపాయలు అరవై రెండు వేలు మాత్రమే) |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 75880015181219, IFSC కోడ్: BARB0VJPRAK (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, ప్రకాష్ నగర్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 22.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 21.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 20.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (సత్యదేవ్, ప్లాట్ నెం. 168, ఎస్‌ఎస్ కాలనీ, వసంత్ నగర్, ఎస్‌బిఐ ఎటిఎం దగ్గర, కెపిహెచ్‌బి, హైదరాబాద్, +91 90592 82070 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 8367788235 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 19.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా




# పది పరీక్షలకు సర్వం సిద్ధం

- జిల్లావ్యాప్తంగా 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 11,964 మంది విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్

**కోదాడ,మార్చి 19 (నినాదం న్యూస్):** ఈ నెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఈ పరీక్షా కేంద్రాలలో 11,912 మంది రెగ్యు లర్ విద్యార్థులు, 52 మంది సప్లిమెంటరీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సదు పాయం, వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. విద్యార్థులు ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రా న్ని చూసుకొని రావాలని సూచించారు. పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల వరకు పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో జిరాక్స్ సెం టర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష సమయం ఉద యం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని సూచిం చారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భిన్నంగా పదో తరగతి పరీక్షలను ఏడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం రెండు వేరువేరు దినాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ రెండు రోజులలో పరీక్షలు ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే ఇంటర్నెట్ కేంద్రాల నుండి డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్లతో పరీక్షలకు అనుమతించబడుతుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేయడం సమాధాన పత్రాలు సీలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

**ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పాటించాల్సిన నియమాలు..**

పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఫోటో ఐడి కార్డ్ ధరించాలని మొబైల్ ఫోన్లు వాడరాదని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ తో పరీ క్షకు హాజరు కావాలని, ప్రశ్నాపత్రంపై తప్పనిసరిగా హాల్ టికెట్ నెంబర్ రాయాలని, జవాబు పత్రంపై ఎక్కడ కూడా హాల్ టికెట్ నెంబర్ రాయకూడదని సూచించారు. విద్యా ర్థులు స్మార్ట్ వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోనికి తీసుకురాకూడదని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు విద్యార్థులు సిబ్బంది పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్ళకూడదని సూచించారు.67 పరీక్షా కేంద్రాలలో 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 702 మంది ఇన్విజిలేటర్లు, 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని డీఈఓ అశోక్ తెలిపారు. జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నెంబర్లుగా జిల్లా విద్యా శాఖ అధికారి 7995087629, కంట్రోల్ రూమ్ 8247809660 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. మండల స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మండల విద్యాధికారిదృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.


## HINDUJA HOUSING FINANCE LIMITED

Head Office:"#167-169", 2nd Floor, Little Mount, Saidapet, Chennai- 600 015.

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
|---|---|
| రుణ ఖాతా నం.లు : AP/HDB/SCDB/A000000040 & AP/HDB/JDMT/A000000074. 1. శ్రీ మహేష్ వరాల ...రుణగ్రహీత 2. శ్రీమతి మౌనిక వరాల ...సహా-రుణగ్రహీత డోర్ నం. 18-191/2/3, హుజురాబాద్, కరీంనగర్, తెలంగాణ - 505468. | 30.08.2024 & రూ. 20,61,623/- (రూపాయలు ఇరవై లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ఇరవై మూడు మాత్రమే) స్వాధీనతా తేది : 18.03.2025 |

ఆస్తి షెడ్యూలు: తెలంగాణ-505468, కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ మండలం వద్ద గల 201.37 చ.గ.లు, 168.35 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నం. 199/సి, డోర్ నం. 18-191/2/3 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 20' ప్రతిపాదిత రోడ్డు, పడమర: రాంబాయి కొమురయ్య యొక్క భూమి, ఉత్తరం: ప్రతాప సమ్మయ్య యొక్క భూమి, దక్షిణం: దాత యొక్క భూమి.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

ప్రదేశము : హైదరాబాద్, తేది: 20.03.2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## SMFG INDIA CREDIT COMPANY LIMITED
(Formerly Fullerton India Credit Company Limited)

కార్పొరేట్ కార్యాలయం : 10వ అంతస్తు, ఆఫీస్ నెం.101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మ్యాక్సిటీ, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") లోని నిబంధనల క్రింద నోటీసు. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) (ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు ...

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|
| 1) మెస్సర్స్ శ్రావ ణా మేనేజ్‌మెంట్ 2. వెంకట సుమన్ వెంకటరి 3. తుమ్మల వాసవిదు LAN-2124321311231556 | 13 మార్చి, 2025 06 మార్చి, 2025 నాటికి రూ. 71,60,048/- |
| 1) పొన్నం ఎంటర్‌ప్రైజెస్ 2. తొగేటి పూర్ణచారి 3. తొగేటి అంజమ్మ LAN - 214320911681710 | 13 మార్చి, 2025 06 మార్చి, 2025 నాటికి రూ. 20,71,452/- |
| 1) శివం ట్రేడింగ్ కో. 2. పోతలోజి సుమన్ కుమార్ 3) అర్చన తివారి 4) పోతలోజి తివారి LAN - 214321311453760 | 13 మార్చి, 2025 06 మార్చి, 2025 నాటికి రూ. 74,17,105/- |
| 1) మెస్సర్స్ శివాలిక్ గోల్డ్ స్టీల్ వర్క్స్ షాప్ 2) జె. సుశీలదర్ 3) జి. సుజాత LAN - 265820911374164 | 13 మార్చి, 2025. 06 మార్చి, 2025 నాటికి రూ. 26,06,030/- |

... రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (వాణిజ్యం యొక్క ఆర్డినరి కోర్స్ కాకుండ) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/ నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని సేకరించుకోవచ్చును.

ప్రదేశము: తెలంగాణ తేది: 20.03.2025 — సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)


## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ హర్షం

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఉందని అభినందించారు. బడ్జెట్‌లో ప్రధానంగా ప్రతి విభాగానికి ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిందని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క జిహెచ్ఎంసి కి కేటాయించిన ప్రత్యేక నిధులపై కృతజ్ఞతలు తెలుపుతూ, బడ్జెట్ ప్రత్యేకతలను ప్రజలకు తెలియజేశారు. 1. మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి: మహిళా సంఘాల అభివృద్ధి కోసం అదనపు నిధులు కేటాయించడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు. 2. యువత ఉపాధి: యువతకు కొత్త ఉపాధి అవకాశాలను అందించడానికి శిక్షణా కార్యక్రమాలకు కేటాయింపులు చేయడం జరిగింది. 3. పరిశుభ్రతా మిషన్: మున్సిపల్ పరిపాలనలో పరిశుభ్రతా కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించారు. 4. డిజిటల్ టెక్నాలజీ: గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ టెక్నాలజీ విస్తరణకుగాను ఐటీ శాఖకు కేటాయింపులు పెంచారు. 5. పర్యావరణ పరిరక్షణ: అడవుల సంరక్షణ మరియు పునరుద్ధరణ కోసం మరింత నిధులు కేటాయించడం జరిగింది.ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమానికి, సమగ్ర అభివృద్ధికి పునాది వేసినట్లు తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.



## అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగించాలి

*గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి*

**హైదరాబాద్, (నినాదం):** జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ సూపర్ఇంటెండెంట్ ఇంజనీర్‌గా ఆశాలత పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో, ఆమె గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి గారి ని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యా లయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ మేయర్ ఆశాలత గారికి శుభాకాంక్షలు తెలుపుతూ, సికింద్రాబాద్ జోన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూర్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, స్వచ్ఛ సుందర సికింద్రాబాద్ లక్ష్య సాధనలో విశేష కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా, ఆశాలత డిప్యూటీ మేయర్ సూచనలు పాటిస్తూ, సికింద్రా బాద్ జోన్ పరిధిలోని అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతా నని, అందులో ఉన్న పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.డిప్యూటీ మేయర్సూచనల ప్రకారం, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పరి సర ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కూడా చర్చ జరిగింది.




## SMFG Grihashakti — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమెర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లీ రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదట ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా రిఫెర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు కేసుకు సంబంధించి ఆస్తి హోల్డర్ల పేరు: | సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టిన ఆస్తి వివరణ : | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | LAN : 606139211233542 1) బాపు నవీన్ 2) బాపు దివ్య 3) శ్రీ లక్ష్మి నరసింహా స్వామి టెంట్ హౌస్ సప్లైయర్స్ బాపు నవీన్ ప్రొ॥ చిరునామా : ఫ్లాట్ నెం.101, ఎయిర్‌లైన్స్ అపార్ట్‌మెంట్, న్యూ బోయిన్‌పల్లి, ఎస్‌పిఆర్ జూనియర్ కాలేజ్, హైదరాబాద్, తెలంగాణ-500009 మరియు ప్లాట్ నెం.7, కామన్ దగ్గర, సౌజన్య కాలనీ, న్యూ బోయిన్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500011 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద బాలానగర్ మండలం, ఓల్డ్ బోయిన్‌పల్లి గ్రామం వద్ద గల సర్వే నెం.91లో మున్సిపల్ ఇం.నెం.8-5-226 గల ఆవరణలో బ్లాక్ నెం.5 & వార్డు నెం.8 క్రింద ప్లాట్ నెం.71పై నిర్మించిన 25 చ.గ.లు లేదా 20.90 చ.మీ.లు (473 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో) భూమి విస్తీర్ణం దామాషా అవిభాజ్యవాటాతో కలిపి 860 చ.అ.ల బిల్టప్ ఏరియా (కమాన్ ఏరియా మరియు బాల్కనీతో కలిపి) విస్తీర్ణంలో "ఎస్‌జిఆర్ సిటీ హోమ్స్"గా పిలువబడే భవనములోని 2వ అంతస్తుపై 201 (ప్లాట్ నెం.8-5-226/201, పిటిఐఎన్ నెం.1140805672గా విడిగా అస్సెస్ చేయబడింది) గల నివాస ఫ్లాట్ యావత్తు. (పిటిఐఎన్ నెం.1140805672) : ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.201, దక్షిణం : ఖాళీ, తూర్పు : ఖాళీ, పడమర : కారిడార్ & ఫ్లాట్ నెం.202. | తేది : 27-02-2025, 08.02.2025 నాటికి రూ.27,08,894.22 (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై నాలుగు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) ఎన్‌పిఏ తేది : 05.02.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) SMHFC వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒకవేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో SMHFC సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ... అన్ని ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ... చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తత ... వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని ... బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించు ... విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 ... రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ ...

ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ తేది : 27.02.2025 — సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## Unity Small Finance Bank Limited

రిజిస్టర్డ్ కార్యాలయము: బసంత్ లోక్, బసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057. కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098

**డిమాండ్ నోటీసు** సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధల క్రింద. చట్టము క్రింద యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు రూల్ 3తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. నోటీసు(లు)లో కొన్ని పోస్టల్ రిమార్కుల ప్రకారం అందజేయబడనందున సదరు నోటీసు(లు) ప్రత్యామ్నాయ సర్వీస్ పద్ధతి ద్వారా అంటే వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా సదరు నోటీసు(లు) రుణగ్రహీత(లు)కు అందజేయబడుతున్నవి.

| | రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| 1 | 1) రామూస్ టిఫిన్ సెంటర్ (రుణగ్రహీత), 2. నీలం రాంబాబు (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. నీలం శ్రీలక్ష్మి (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేది: 04.03.2025, మంజూరు తేది: 21.10.2021 రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001102 రుణ మొత్తం: రూ. 50,00,000/- | 08.03.2025 పంపిన తేది: 15.03.2025 06.03.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 44,71,331.27 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, చందానగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 360లో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము (300 చ॥గ॥లలోనిది) కలిగిన ప్లాట్ నెం. 8లో 780 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఆర్.సి.సి. 1560 చ॥అ॥లలోనిది) గల నివాస ఇంటి నెం. 5-7/2 (పిటిఐఎన్ నెం. 1129903786) యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 7, దక్షిణం: ఇంటి నెం. 5-7/2లోని దక్షిణ భాగము, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 5.

... సమానమైన 122.47 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 188 తూర్పు భాగములో గల మొత్తం ప్లింత్ ఏరియా 500 చ॥అ॥లు (గృహము ప్లింత్ ఏరియా 200 చ॥అ॥లు, ఆర్.సి.సి. రూఫ్‌తో మరియు షాప్ ప్లింత్ ఏరియా 160 చ॥అ॥లు, ఆర్.సి.సి. రూఫ్ తో మరియు షాప్ ప్లింత్ ఏరియా 140 చ॥అ॥లు, ఏ.సి.సి. షీట్స్‌తో) కలిగిన స్థిరాస్తి ఇంటి నెం. 9-6-319 (పిటిఐఎన్ నెం. 1030903043) యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: 30' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 189, పడమర: ప్లాట్ నెం. 188 పడమటి భాగము.

సదరు బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించడములో విఫలమైతే చట్టములోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు జప్తు చేయడం దిగువ సంతకముదారుకు తప్పనిసరి అవుతుంది. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకము, లీజు, ఇతరత్ర ఏ రూపములోనైన ఇందులో తెలిపిన స్థిరాస్తులలో దేనితోనైన వ్యవహరించడం నుంచి లేదా బదిలీ చేయడం నుంచి నిరోధించబడతారు. ఈ నిబంధనలలో దేనినైన ఉల్లంఘిస్తే నేరమవుతుంది. చట్టము క్రింద శిక్షించబడగలరు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద కలదు. రుణగ్రహీత(లు) తాము కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుంచి ఏ పనిరోజునైన సాధారణ పనివేళల్లో పొందవచ్చును.

ప్రదేశం: తెలంగాణ తేది: 20.03.2025 — సం/- (అధీకృత అధికారి) యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## మానవ అక్రమ రవాణా అరికడదాం



**గరిడేపల్లి మార్చి 19( నినాదం న్యూస్):** కలిసి కట్టుగా మానవ అక్రమ రవాణాను అరికడదామని, మానవ అక్రమ రవాణా చేసే సంస్థల ఆటకట్టించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంఘమిత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్టు గమనిస్తే డయల్ 100, లేదంటే చైల్డ్ లైన్ 1098, ఉమెన్స్ హెల్ప్‌లైన్ 181 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణా అరికట్టడంలో స్వచ్ఛంద సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ సిబ్బంది సహా 14 మంది పై అట్రాసిటీ కేసు : కులాన్ని దూషిస్తూ ఇంటిని కూల్చారని ఫిర్యాదు

**గోదావరిఖని,మార్చి 19(నినాదం):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మాజీకార్పోరేటరైన ఓ దళిత మహిళ ఇంటిని ఏకంగా మన్సిపల్ సిబ్బందే దగ్గ రుండి మరీ కూల్చివేసారు. వివరాలిలా ఉన్నాయి. రామగుండం నగర మాజీ కార్పోరేటరైన జనగామ కవితా సరోజినీ స్థానిక శివాజీ నగర్ లో నివాసముంటుంది.కాగా కార్పోరేషన్ సిబ్బంది సహా మరికొందరు తన ఇంటిని కూల్చివేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో అన్ని అనుమతులు, యజమాన్య హక్కును కల్గి ఉన్న తన ఇంటిని కూల్చొద్దని సదరు బాధితురాలు వారిని బతిమిలాడింది. అయినా పట్టించుకోని కూల్చివేత బృందం బాధితురాలిని తన కులంపేరుతో దూశించారు. ఇంట్లోని సామాను బయటపడేసి గంట వ్యవధిలోనే తన ఇంటిని నేల మట్టం చేసారు. పై విషయంలో బాధితురాలిచ్చిన ఫిర్యాధుమేరకు మంగళవారం ఆరుగురు కార్పోరేషన్ సిబ్బంధి సహా శ్రీధర్ ప్రసాద్, నవీన్, దీపిక, సాయి, అక్బర్ అలీ, ఓగయ్య, బి స్వామి, జెసీబీ డ్రైవర్ మొదలగు మొత్తం 14 మందిపై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సహా మరిన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.



# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గదశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ– డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# సాయం చేయడం అదృష్టం !

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒక మార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు– హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



# రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్

**తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు**
**రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు**
**మూల వ్యయం రూ.36,504 కోట్లు**

హైదరాబాద్ :

2025–26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024–25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

ఏ రంగానికి ఎంత బడ్జెట్?

రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెట్ స్కూల్స్
హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
అనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
క్రీడలు రూ.465 కోట్లు
అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
దేవదాయ శాఖ రూ.190 కోట్లు
హోంశాఖ రూ.10,188 కోట్లు
చేనేత రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
విద్యాశాఖ రూ.23,108 కోట్లు
మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది
కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది



బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి

2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజా పాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.



# రాహుల్ గాంధీ లేకపోతే
## వర్గీకరణకు శాశ్వత పరిష్కారం వచ్చేది కాదు : రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీ లేకపోతే వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే శక్తి నాకు వచ్చేది కాదని, మీ ధన్యవాదాలు నాకు మాత్రమే కాదు.. మన నాయకుడు రాహుల్ గాంధీ కి తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ సంఘాల ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు ఉండకూడదనే వన్ మెన్ కమిషన్ ఏర్పాటు చేశామని, వన్ మెన్ కమిషన్ 199 పేజీల నివేదిక ఇచ్చిందన్నారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు కల్పిస్తున్నామని, ఇది ఎవరికి వ్యతిరేకంగా చేసింది కాదన్నారు. వర్గీకరణ ద్వారా ఎస్సీలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఆనాడు వర్గీకరణ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేస్తే మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. పదేళ్లలో పరిష్కారం కాని సమస్యకు మేం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే పరిష్కారం చూపామని, సుప్రీం కోర్టులో బలంగా వాదనలు వినిపించి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేందుకు కృషి చేశామని ఆయన వివరించారు. సుప్రీం కోర్టు తీర్పును దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ సుప్రీం తీర్పు అమలు చేయలేదన్నారు. కానీ మేం అమలు చేసే ప్రక్రియను మొదలుపెట్టామని, న్యాయపరమైన హక్కుల సమస్యకు పరిష్కారం చూపాలనుకున్నాం.. ఇప్పుడు సాధించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వందేళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా మాదిగ బిడ్డ కుమార్ ను నియమించామని, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఖాసీం గారిని నియమించామన్నారు. ఉన్నత విద్యామండలి, పబ్లిక్ సర్వీస్ కమిషన్, విద్యాకమిషన్ లలో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చామని, ఈ అవకాశాన్ని నిలబెట్టుకుంటేనే... భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. కుర్చీలో మీ వాడిగా నేనున్నా... మీకు మంచి చేయడమే తప్ప నాకు మరో ఆలోచన లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఆవేశం తగ్గించుకుని ఆలోచనతో పనిచేయండి.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండని ముఖ్యమంత్రి అన్నారు

# ప్రపంచ మహిళల దారి దీపం
# మన సునితా విలియమ్స్



**ఆమె ఆత్మవిశ్వాసం అంతరిక్షమంత. ఆమె ధైర్యం హిమాలయమంత. ప్రపంచ మహిళాలోకానికి ఆమె జీవితమే ఒక అద్వితీయ ఆదర్శం. ఆమె పట్టుదలకు ఉడుం కూడా తోక ముడిచింది. ఆమె చూపిన అంకితభావం అనన్యసామాన్యం. భారతీయ సంతతికి చెందిన ఆమె పేరు ప్రపంచవ్యాప్త 8.2 బిలియన్ల విశ్వ మానవాళి నాలుకల్లో నాట్యమాడుతోంది. ఆమె అంతరిక్ష ప్రయాణం ప్రపంచవ్యాప్త 402 కోట్ల మహిళాలోకానికి ధైర్యం నూరిపోయిన వైనం. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి 8 రోజుల్లో రావలసిన ఆమె ప్రయాణం అనివార్య కారణాల వల్ల 288 రోజుల పాటు పొడిగించబడి, చివరకు ఉత్కంఠకు తెర దించి భూమాత ఒడికి సురక్షితంగా చేరడం మహదానంద దాయకం. దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో ఉండడం వల్ల తన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని శతకోటా దేవతలను వేసుకుందాం. శబాష్ సునిత అని ఆశీర్వదిద్దాం.**

### సునితా విలియమ్స్ వ్యక్తిగత ఘనత:

వ్యోమగామి, అంతరిక్ష పరిశోధకురాలు, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర కమాండర్, రిటైర్డ్ నావీ ఆఫీసర్, అనుభవం కలిగి స్పేస్‌వాకర్‌గా సినీతారా విలియమ్స్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పదే పదే రుజువు చేసుకున్నారు. అంతరిక్షంలో (9 సార్లు) 62 గంటల 6 నిమిషాలు నడిచి రికార్డును నెలకొల్పిన సునిత 2012, 2016, 2024–25ల్లో మూడు సార్లు విజయవంతంగా అంతరిక్షయానం చేశారు. మొత్తంగా 608 రోజుల 20 నిమిషాల పాటు అంతరిక్షంలో గడిపిన సునితో విలియమ్స్. అంతరిక్షంలో అత్యధిక సమయం నడిచిన 2వ మహిళగా రికార్డును నెలకొల్పిన ఘనత మన సునితది. 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో అత్యధిక కాలం పాటు సంచరించిన జాబితాలో 4వ స్థానం పొందిన వ్యోమగామిగా చరిత్ర సృష్టించింది.



### సునితా విలియమ్స్ బాల్యం - విద్యాభ్యాసం - నావల్ అధికారిగా సేవలు:

గుజరాత్‌కు చెందిన బోను పాండ్యా – దీపక్ పాండ్యా దంపతులకు కూతురుగా సునితా విలియమ్స్ అమెరికాలో 19 సెప్టెంబర్ 1965న జన్మించారు. 1083లో నీధమ్ హైస్కూల్ గ్రాడ్యుయేషన్, యూఎస్ నావల్ అకాడమీలో బ్యాచిలర్స్ ఆఫ్ సైన్స్ డిగ్రీ, ఫ్లోరిడా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ మెనేజ్‌మెంట్ పిజీ డిగ్రీ పూర్తి చేశారు. 1987 నుంచి యూఎస్ నావీలో కమీషన్ పొంది 2017 వరకు అమెరిన్ నావల్ విభాగంలో పలు బాధ్యతలు నిర్వహించారు.

### అమూల్య నాసా కెరీర్:

1998లో జాన్సన్ స్పేస్ సెంటర్ నుంచి వ్యోమగామిగా శిక్షణ పొందిన యునికా విలియమ్స్ తొలిసారి 2006–07లో (09 డిసెంబర్ 2006 నుంచి 22 జూన్ 2007 వరకు) డిస్కవరీ స్పేస్ షటిల్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణం చేశారు. 2వ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర యాత్రను జూలై 2012న ప్రారంభించి నవంబర్ 18, 2012 వరకు పూర్తి చేసింది. ఎనిమిది రోజుల పాటు చేసిన 3వ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర యాత్ర 05 జూన్ 2024లో ప్రారంభమైన వారం తర్వాత తిరిగి రావలసి ఉన్నది. కాని స్పేస్‌క్రాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక కారణాలతో తన తిరుగు ప్రయాణం పొడిగించబడుతూ చివరకు 18 మార్చి 2025 రాత్రి భూతలంపై సురక్షితంగా చేరడంతో గత 9 నెలల ఉత్కంఠకు తెరపడినట్లు అయ్యింది.

### వ్యక్తిగత విషయాలు:

మైఖేల్ జె. విలియమ్స్‌ను వివాహమాడిన సునిత తదనంతరం ఒక బాలికను దత్తత తీసుకున్నారు. హిందూ మత ఆచారాలను నిష్టగా నమ్మే సునిత 2006 అంతరిక్ష యాత్రలో భగవద్గీతను కూడా తోడుగా తీసుకు వెళ్లారు.

2007లో భారత్ వచ్చినపుడు సాబర్మతీ ఆశ్రమం కూడా సందర్శించింది 2012లో ఓం సంకేతం కలిగిన ఉపనిషత్తులను తీసుకొని అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు.

### పురస్కారాలు-అవార్డులు:

సునితా విలియమ్స్ చేసిన అమూల్య సేవలకు గుర్తుగా డిఫెన్స్ సుపీరియర్ సర్వీస్ మెడల్, లీజియన్ ఆఫ్ మెరిట్, నావీ కమెండేషన్ మెడల్, నావీ అండ్ మెరైన్ కార్ప్స్ అచీవ్‌మెంట్ అవార్డు, నాసా స్పేస్ ఫ్లైట్ మెడల్, మెరిట్ ఇన్ స్పేస్ ఎక్స్‌ప్లొరేషన్, భారత ప్రభుత్వ పద్మ విభూషన్, గుజరాత్ టెక్నాలజికల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, గోల్డెన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్, సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విశ్వ ప్రతిభ పురస్కారం, 2024లో బిబిసి రూపొందిందని 100 మంది ప్రతిభగల ప్రపంచ మహిళల జాబితాలో చోటు దక్కించుకోవడం లాంటి అవార్డులు లేదా విశిష్ట సేవా పురస్కారాలు ఆమెను వరించి మురిసిపోయాయి.

**కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# జీహెచ్ఎంసీలో టౌన్ ప్లాన్ విభాగం ఎందుకు.?

- జోనల్ కార్యాలయం పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు
- జీహెచ్ఎంసీ టౌన్ ప్లాన్ కార్యాలయమే కేంద్రంగా అక్రమార్కుల సిండికేట్ వ్యవహారాలు..
- పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా అక్రమ నిర్మాణాలపై నియంత్రణ చర్యలు కరువు







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి19(నినాదం న్యూస్):** జీహెచ్ఎంసీ పరిధిలో భవన నిర్మాణాలకు, అనుమతులకు సంబంధించి ప్రభుత్వ చేసిన చట్టాలను అమలు చేసేందుక టౌన్ ప్లాన్ విభాగం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ అనుమతులు, చేస్తున్న నిర్మాణాలపై కచ్చితమై పర్యవేక్షణ, చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు జరిపితే చర్యలు తీసుకోవాలి అవసరమైతే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులది. కానీ అటువంటి కార్యక్రమాలు నిర్దిష్టంగా అమలు చేస్తున్నట్టు ఎక్కడ కూడ టౌన్ ప్లాన్ కార్యాలయం, అధికారులు మచ్చుకైనా కనిపించరు. గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ, జోనల్ కార్యాలయం పరిధిలో విచ్చల విడిగా ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ బహుళ అంతస్థుల భవనాలు యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. నగరం విస్తరిస్తున్న కారణంగా అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్దిష్టమైన భవన నిర్మాణ చట్టాలు తెచ్చారు. కానీ అవేవి అమలు జరుగుతున్న దాఖలాలు లేవు.. చట్టాలు ఉన్నాయని చెప్పడానికి సామాన్యులపై ప్రయోగించడానికే తప్ప మాకు వర్తించవు అన్న విధంగా బిల్డర్లు, బడా వ్యాపారుల తీరు ఉంది. చట్ట విరుద్దంగా నిర్మాణాలు జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎక్కడ కనిపించరు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినా పెద్దగా చర్యలు తీసుకోరు. అక్రమ సంపాదనకు కోసమే జీహెచ్ఎంసీ టౌన్ విభాగం అనే విధంగా ఉన్నది. భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి భవన నిర్మాణ దారులు తీసుకునేది రెసిడెన్షియాల్ కట్టేది మాత్రం కమర్షియల్ భవనాలు.. రెండు మూడు అంతస్థులకు అనుమతులు పొంది అదనపు అంతస్థులు వేస్తున్నారు. మాస్టర్ నియమ నిబంధనలకు పాటించకుండా వ్యాపార భవనాలు, సెల్లార్ల నిర్మాణాలు యథేచ్ఛగా చేస్తున్నా పట్టించుకునే వారు కనిపించరు. ఉల్లంఘనల వెనుక రాజకీయ ప్రజా నాయకులు, అధికారులు ఉండి అక్రమ నిర్మాణ సిండికేట్ దందా నడుపుతున్నరు అనే ఆరోపణలకు కొదవలేదు. భవన నిర్మాణ చట్టాలను ఉల్లంఘనలకు పాలుపడుతూ ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయాల గండి కొడుతున్నారు. అంతే కాదు వారి అక్రమ సంపాదన కోసం బౌషత్ ప్రజల సమస్యలకు కారణమైతున్నారు. కాప్రా, మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్ జీహెచ్ఎంసి సర్కిళ్ల పరిధి లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయి. వ్యాపార భవనాలు వెలుస్తున్నాయి. కానీ ప్రభుత్వ టౌన్ ప్లాన్ చట్టాలు అమలు జరగక పోవటం బౌషత్ ప్రజలకు తీరని నష్టం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలనీలు ప్రధాన రోడ్ల వెంట నియమాలకు విరుద్దంగా బహుళ అంతస్థుల భవనాలు, వ్యాపార సముదాయాల్లో చేపట్టే నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ నిర్దిష్ట చట్టాలు అవేవి పట్టింపు లేకుండా ఉల్లంఘనలకు పాలుపడుతూ బిల్డర్లు, భవన యజమానులు ఇష్టానుసారనగా నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోరు. జీహెచ్ఎంసీ పరిధిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్థుల భవనాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. బిల్డర్లు, భవన యజమానులు టౌన్ ప్లాన్ కార్యాలయం నుండి పొందిన అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు ఎక్కడ పొంతనలు కనిపించవు. తీసున్న అనుమతులు రెండు అంతస్తులకు కట్టేది మాత్రం మూడు నాలుగు అంతస్తులు.. రెసిడెన్షియల్ పర్మిషన్ పొంది, వ్యాపార భవనాలు కడుతున్నారు. పాత రెసిడెన్సిల్ భవనాలను రేనోవేషన్స్ చేసి కమర్షియల్ గా మారుస్తున్నారు. మాస్టర్ ప్లాన్ నియమ నిబంధనలు ఎక్కడ కూడ పాటిస్తున్న పరిస్థితులు కనిపించవు.. ఇదంత అధికారులు, ప్రజా నాయకుల కనుసన్నల్లో జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం. రాజకీయ దళారులు అక్రమ సంపాదనలకు పెద్ద వనరులుగా మార్చుకున్నరనేది ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నా దున్నపోతుపై వాన చినుకు అనే చందంగా ఉంటది వారి వ్యవహారం. కాలనీ ప్రధాన రహదారులపై చేస్తున్న నిర్మాణాలకు రోడ్ల వైడింగ్ లు, సెట్ బ్యాక్స్, సెల్లర్స్ నిబంధలను పాటిస్తున్న పరిస్థితులు ఎక్కడ కనిపించవని దీంతో బౌషత్ ప్రజలకు అవస్థలు తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయా కాలనీల అభివృద్ధి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై నిత్యం అధికారులకు పిర్యాదులు చేసినా పత్రికలు కథనాలు రాస్తున్నా పెద్దగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్న పరిస్థితి ఉంది. టౌన్ ప్లాన్ కార్యాలయంలో అక్రమార్కులదే రాజ్యం.. ఇక్కడ ప్రతి అక్రమ నిర్మాణ ఫైలుకు ఒక లెక్క ఉంటది. అవి ముట్టాకే ఫైలు ముందుకు కదులుతది. లక్షల్లో లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న జీహెచ్ఎంసి అధికారులపై చర్యలు తీసుకోవాలని అభివృద్ధి సంఘాల నాయకులు కోరుతున్నారు.

HINDUJA HOUSING FINANCE

**HINDUJA HOUSING FINANCE LIMITED**

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
గిండి, చెన్నై- 600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్. ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు అయిన మీరు మీ యొక్క స్థిరాస్తి/ల లు తనఖా ఉంచడం ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి ఆస్తి సదుపాయం/లకు బదులుగా గృహ రుణాన్ని పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినవి. చెల్లించవలసిన బకాయిలు రాబట్టుకోవడానికి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ చివరిగా తెలిసిన చిరునామాకు పంపించబడినది. అయితే, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఈ విషయాన్ని ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిం చేయబడిన మొత్తం యొక్క వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

| క్ర సం | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) | డిమాండ్ ప్రకటన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | రుణ దరఖాస్తు నెం. AP/KRM/JGTL/A000000441. 1. శ్రీ వాసం ప్రభాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వాసం సరస్వతి ...సహ-రుణగ్రహీత, 14-1-73/బి, సర్వే నెం. 989, కొత్తపేట, మల్లియాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా-505452. | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 12,59,477/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 13,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల న్యాయపరిధిలో జగిత్యాల జిల్లా, మల్లియాల మం॥, మల్లియాల శివారు & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 989లో మొత్తం ఏరియా 242.00 చ॥గ॥లు లేదా 202.33 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆ ర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 346.77 చ॥అ॥లు గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 14-1-73/బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 6'-00" వెడల్పు దారి, పడమర: బొడ్డు దేవయ్య భూమి, ఉత్తరం: 6'-00" వెడల్పు దారి, దక్షిణం: అమ్మకందారు భూమి. | |
| 2 | రుణ దరఖాస్తు నెం. AP/KRM/PDPL/A000000132. 1. శ్రీ కొయ్యల రాజయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొయ్యల సంధ్య ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 5-24, నస్పూర్, మంచిర్యాల, సెమీ అర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా-504302 మరియు అదే విధంగా ఇం.నెం. 5-17, గ్రా॥ నస్పూర్, మం॥ & జిల్లా మంచిర్యాల, మంచిర్యాల, సెమీ అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా-504302 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 9,53,539/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, నస్పూర్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, నస్పూర్ రెవెన్యూ మం॥ మరియు మున్సిపాలిటీ, నస్పూర్ గ్రా॥ వద్ద మొత్తం ఏరియా: 236.07 చ॥గ॥లు దానికి సమానమైన 197.37 చ॥మీ॥లు మరియు 316.90 చ॥అ॥లలోని ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ఇం.నెం. 5-17 (అసెస్‌మెంట్ నెం. 1219100529) యావదాస్తి. ఇక్కడ జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. సరిహద్దులు: తూర్పు: కొయ్యల కొమురయ్య ఖాళీ భూమి, పడమర: కొయ్యల లింగయ్య ఇల్లు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: చర్చి ఖాళీ భూమి. | |
| 3 | రుణ దరఖాస్తు నెం. AP/KRM/PDPL/A000000165. 1. శ్రీ వేమునూరి రాములు ...రుణగ్రహీత, 2. శ్రీమతి బాను వేమునూరి ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 26-5-162, బెల్లంపల్లి, మంచిర్యాల, రూరల్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా-504251. | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 8,96,455/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 9,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, బెల్లంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి రెవెన్యూ మం॥ మరియు మున్సిపాలిటీ, బెల్లంపల్లి, అంబేద్కర్ నగర్/రాదగంబల బస్తి వద్ద మొత్తం ఏరియా: 224.20 చ॥గ॥లు దానికి సమానమైన 187.45 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. 545.46 చ॥అ॥లు మరియు ఎ.సి. షీట్స్ 247 చ॥అ॥ల గల మొత్తం ప్లింత్ ఏరియా 792.46 చ॥అ॥ల గల ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఎ.సి. షీట్స్ ఇం.నెం. 26-5-162 (అసెస్‌మెంట్ నెం. 1095006992) యావదాస్తి ఇక్కడ జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. సరిహద్దులు: తూర్పు: చాంద్ పాష ఇల్లు, పడమర: ఇశాంకర్ ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తిరుపతి ఇల్లు. | |
| 4 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000549 & AP/WGL/KRNR/A000000764. 1. శ్రీ బుర్ర శ్రీనివాస్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బుర్ర సమత ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 5-86/1, నక్కిరేకొమ్ముల, కొహెడ, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505467 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 15,83,970/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రేషన్ మెదక్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ హుస్నాబాద్ న్యాపరిధి క్రింద మరియు నకిరకొమ్ముల గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దిపేట జిల్లా, కొహెడ మం॥, నకిరకొమ్ముల గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 145 చ॥గ॥లు లేదా 121.22 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 798 చ॥అ॥ల గల ఆర్‌సిసి రూఫ్డ్ గృహము డోర్ నెం. 5-86/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మెయిన్ రోడ్డు, పడమర: తాళ్ళపెల్లి బాలయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బూర్ల రాజేశం ఇల్లు. | |
| 5 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000838. 1. కుమారి పాతూరి సుజాత, ...రుణగ్రహీత, 2. శ్రీ పాతూరి మురళి ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 6-74, యమ్మాపూర్, మెట్‌పల్లి, సెమీ అర్బన్, ఇబ్రహీంపట్నం, తెలంగాణ, ఇండియా-505450 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 12,39,494/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 12,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, యామాపూర్ గ్రామ పంచాయతీ, యామాపూర్ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణం 297.5 చ॥గ॥లు లేదా 248.73 చ॥మీ॥ల విస్తీర్ణములోని ప్లింత్ ఏరియా 200 చ॥అ॥లు గల ఆర్.సి.సి. గృహము ఇం.నెం. 6-74 యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: మిరుదొడ్డి గంగాధర్ ఇల్లు, పడమర: వెంద్రాల బాల రాజు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | |
| 6 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000445. 1. శ్రీ మన్నే రాజశేకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి మన్నే మానస ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ మన్నే శ్రీకాంత్ ...సహ-రుణగ్రహీత, 1-85, 1-85, ఎల్లారెడ్డిపేట, తోగుట, సిద్దిపేట, రూరల్, కొండపాక, తెలంగాణ, ఇండియా-502372 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 8,25,690/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 8,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట న్యాయపరిధి క్రింద, తోగుట మం॥, ఎల్లారెడ్డిపేట గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణం 151-33 చ॥గ॥లు లేదా 126-52 చ॥మీ॥ల (ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 567.50 చ॥అ॥లు)లోని ఆర్.సి.సి. భవనము ఇం.నెం. 1-85 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు మరియు మన్నే రాజారాం ఖాళీ ప్రదేశం, పడమర: యు. నారాయణ ఇల్లు, ఉత్తరం: ఎం. ఎల్లయ్య ఇల్లు, దక్షిణం: ఎండి బబ్లు ఇల్లు. | |
| 7 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000448. 1. శ్రీ తాదూరి కిష్టయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి తాదూరి భాగ్య ...సహ-రుణగ్రహీత, 4-4/75, గౌరాయిపల్లి, సిద్దిపేట, తెలంగాణ, రూరల్, చేర్యాల, తెలంగాణ, ఇండియా-506355 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 12,46,128/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 12,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చేర్యాల, తెలంగాణ, సిద్దిపేట జిల్లా, కొమరవల్లి మం॥, గౌరాయిపల్లె గ్రామపంచాయతీ మరియు గ్రా॥ వద్ద భూమి కొలతలు 185.37 చ॥గ॥లు మరియు ఆర్‌సిసి 656.0 చ॥అ॥ల గల భూమి మరియు భవనము ఇం.నెం. 4-4/75 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జి.పి రోడ్డు, దక్షిణం: ఎం. యాదగిరి ఇల్లు, తూర్పు: టి. బిక్షపతి ఇల్లు, పడమర: టి. అంజయ్య ఇల్లు. | |
| 8 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000292. 1. శ్రీ రాజు అనుముల ...రుణగ్రహీత, 2. శ్రీమతి సంగీత అనుముల ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 1-60/ఎ, నార్లవాయి, సంగెం, వరంగల్, సెమీ అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506331 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 7,39,500/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 7,12,125/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ రూరల్ పరిధిలో, వరంగల్ జిల్లా, సంగెం మం॥, నార్లవాయి గ్రా॥ వద్ద విస్తీర్ణం 506-655 చ॥గ॥లలోని ప్లింత్ ఏరియా 661.00 చ॥అ॥లు గల ఇం.నెం. 1-60/ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: మొగిలి బుచ్చయ్య ఇల్లు. | |
| 9 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000392. 1. శ్రీ ప్రవీణ్ రాపర్తి ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుజాత రాపర్తి ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 1-216, మల్లంపల్లి, ములుగు, ములుగు, ములుగు, దేవాలయం దగ్గర, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506349 | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 4,90,774/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 4,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ ములుగు న్యాయపరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగ్ పరిధిలోని ములుగు మం॥ & జిల్లా, మల్లంపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద 170.86 చ॥గ॥లు (లేదా) 142.87 చ॥మీ॥ల విస్తీర్ణములోని అసెస్‌మెంట్ నెం. 678 గల ఇంటి ఖాళీ ప్రదేశం మరియు ఇం.నెం. 1-216 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాపర్తి బిక్షపతి ప్రదేశం, పడమర: తుమ్మల భాస్కర్ ఇల్లు, ఉత్తరం: చేకూరుపల్లి ఈశ్వర్ రెడ్డి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు. | |
| 10 | రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000662. 1. కుమారి మేడి సుష్మ ...రుణగ్రహీత, 2. శ్రీ మేడి రఘు ...సహ-రుణగ్రహీత, 2-83, కొండాపూర్, వరంగల్, కొండాపూర్, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506314. | 15.03.2025 & 10.03.2025 నాటికి రూ. 9,87,003/-, ఎన్‌పిఎ తేదీ: 05.03.2025<br>రుణము మొత్తం రూ. 10,10,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ మహబూబాబాద్ పరిధిలో, తెలంగాణ-506314, మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మం॥, సోమారం గ్రా॥ వద్ద సర్వే నెం. 28/3లో 393.25 చ॥గ॥లు లేదా 328.80 చ॥మీ॥ల విస్తీర్ణములోని 203.50 చ॥అ॥ల ఆర్.సి.సి. భవనము ఇం.నెం. 2-83 (భాగము) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేడి శైలు, సుధాకర్ & మధుకర్‌ల ఇల్లు, పడమర: మేడి రాజు ఇల్లు, ఉత్తరం: సోమలింగం ఖాళీ ప్రదేశం, దక్షిణం: సిసి రోడ్డు. | |

సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజులు కాల వ్యవధి లోపల బకాయిలు చెల్లించవలసినదిగా పైన తెలిపిన రుణగ్రహీత/లకు సలహా ఇవ్వడమైనది. లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) యొక్క నిబంధనల ప్రకారం ఈ నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజులు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకొనబడతాయి.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 20.03.2025 సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్య తీసుకోవాలి



**మహేశ్వరం, మార్చి 19 (నినాదం న్యూస్):** సిపిఎం చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో రవీందర్ నాయక్ నగర్ కాలనీలో కరెంట్ బిల్లులు తగ్గించలి. ప్రజలకు ప్రమాదం జరగకుండా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు వేయాలని ఫలక్నుమా ఏడిఈ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం చంద్రయన్గుట్ట జోన్ కార్యదర్శి ఎస్ కిషన్ ఏ కృష్ణ వీరాంకుమార్ నాయక్ మాట్లాడుతూ, జంగం మెట్ డివిజన్లో ఉన్న రవీందర్ నాయక్ నగర్ బస్తీలో చాలామందికి కరెంటు తక్కువగా వినియోగించిన ఎక్కువ మోతాదులో బిల్లులు రావడం ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిల్ కలెక్టర్లకు ఎన్నో దఫాలుగా విన్నవించుకున్న మీరు ఎంత యూనిట్ కలిస్తే అంతే బిల్లు వస్తదని అంటున్నారు. ఇప్పటికైనా ఎలక్ట్రిసిటీ అధికారులు వెంటనే స్పందించి మీటర్ బిల్లలు తగ్గించడం ద్వారా పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఎం చంద్రన్న గుట్ట జోన్ కమిటీ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫలక్నామా స్టేషన్ రోడ్డు దేనా బాపు బస్తీలో మూడు ఇనుప స్తంభాలు స్టేషన్ రోడ్డు గల్లీలో ఒక ఇనుప స్తంభము ప్రమాదకర స్థితిలో ఉన్నాయివెంటనే మార్చాలని ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు వెంటనే సిమెంట్ స్తంభాలు వేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సమస్య పరిష్కరించాలని అధికారులకు పలుమార్లు కోరారు ఇప్పటికైనా త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, దర్జీ రాజా రాములు మజార్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి తలంబ్రాల బుకింగ్ పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి, మార్చి 19 (నినాదం న్యూస్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్లు, కరపత్రాలను రీజినల్ మేనేజర్ కే. జాన్ రెడ్డి, దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు.దేవరకొండ ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న లాజిస్టిక్(కార్గో) పార్సిల్ సర్వీస్ ద్వారా రూ.151 చెల్లిస్తే స్వామి వారి కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్గో పార్సిల్ సర్వీస్ సెంటర్ దగ్గర, ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చని అన్నారు. దేవరకొండ డిపో పరిధిలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరిన్ని వివరాలకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్, 9151298694లో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**చేవెళ్ల, మార్చి19(నినాదం న్యూస్):** గుర్తుతెలియని వాహనం ఢీకొని యువ ఇంజనీరు మృతి చెందిన ఘటన శంకర్ పల్లి పోలీస్ చోటుచేసుకుంది. చేవెళ్ల నియోజక వర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం అర్ధ రాత్రి అందాజ 01 గంటల సమయంలో హర్ష వర్ధన్ రెడ్డి (30) పిల్లిగుండ్ల గ్రామ నివాసి, సుబీషి కనస్ట్రక్షన్ శంకరపల్లి లో సైటు ఇంజినీరుగా పనిచేస్తూ తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న సమయంలో బుల్కాపూర్ రైల్వే అండర్ పాస్ దాటగానే గుర్తు తెలియని వాహనం వెనకవైపు నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్‌కి ఢీకొనడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలిసుండగా మార్గమద్యలో మృతిచెందాడు. ఈ విషయాన్ని మృతుడి సోదరుడు ధృవ తేజ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



**చేవెళ్ల, మార్చి 19(నినాదం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిత్యవసర వస్తువులను ధరలను నియంత్రించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాలలో భాగంగా నేడు చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం డి మక్బూల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అధిక ధరలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకో వస్తామన్న కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా జీఎస్టీ పరిధిలోనికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాళ్లు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు పూర్తిచేసుకుని 100వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డిసెంబర్ 26 2025 వరకు పార్టీ వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని గ్రామ గ్రామాన వాడవాడల ఎర్రజెండా ఎరుపెక్కి పోవాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు అదేవిధంగా ప్రజా సంఘాల నిర్మాణం కూడా చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తి రెడ్డి %ఖుఅఎం% రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి పెంటయ్య యాదగిరి బుచ్చయ్య గ్రామ కార్యదర్శి పాపయ్య బాలయ్య అంజయ్య కృష్ణయ్య నాగేష్ నర్సింలు వెంకటమ్మ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ములుగు ప్రతినిధి, (నినాదం):** మార్చి 21 నుండి జరుగబోయే 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ భాగస్వామ్యం అయిన విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయబోతున్న జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆల్ ది బెస్ట్ తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు ఎటువంటి కరెంట్ కటింగ్ ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో నిమగ్నమైన విద్యాశాఖ, వివిధ సహకార శాఖల సిబ్బందికి పలు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలలో డ్యూటీ కేటాయించబడిన సిబ్బంది అందరూ కూడా గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. సిబ్బంది అందరికీ చీఫ్ సూపరిండెంట్ ఫోటో అటెస్టేషన్ తో ఐడి కార్డ్స్ అందజేయాలని, చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లకు ముందు రోజు శిక్షణ ఇవ్వాలన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తీసుకువచ్చేటప్పుడు తప్పకుండా పోలీస్ ఎస్కార్ట్ తో మాత్రమే బయలుదేరాలని, ప్రతిరోజు ఇన్విజిలేటర్లకు డ్రా ద్వారా రూమ్ అలాట్మెంట్ చేయాలన్నారు. చీఫ్ సూపర్డెంట్ తో సహా పరీక్షా కేంద్రంలోకి సిబ్బంది, విద్యార్థులకు ఎవరికి కూడా సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం గేటు బయట ఉన్నపోలీసు సిబ్బంది ద్వారా మాత్రమే అత్యవసర సమయంలో ఫోన్ వినియోగం, డీఈఓ కార్యాలయానికి మొదటి అరగంటలోగా విధిగా విద్యార్థుల హాజరు తెలుపాలన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షలకు సంబంధం లేని ఇతర వ్యక్తులు ఎవరిని కూడా లోనికి అనుమతించకూడదని, పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనట్లయితే వెంటనే బందోబస్తు పోలీస్ ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. పరీక్ష జరిగే ప్రతిరోజు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఖచ్చితంగా ఎనిమిది గంటలకు హాజరై సెట్ కాన్ఫరెన్స్లో డిఇఓ, ఏసీజీఈ సూచనలు విన్న తర్వాత మాత్రమే కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్ సమక్షంలో ప్రశ్నాపత్రాల బాక్సులు ఓపెన్ చేసి ఎవరి సెంటర్ వారిగా వారు ప్రశ్నాపత్రాల ప్యాకెట్లు ఎస్కార్ట్ సమక్షంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్ లు విధిగా 7:45 వరకు పోలీస్ స్టేషన్కు చేరుకొని సిద్ధంగా ఉండాలని, సీఎస్ అండ్ డీఓ లు పరీక్ష ప్రారంభం ముందు ప్రశ్నాపత్రాల ప్యాకెట్ తప్పకుండా సీసీ కెమెరా లో రికార్డు అయ్యే విధంగా ఓపెన్ చేయాలన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల ప్యాకింగ్ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా మాత్రమే ప్యాక్ చేసి ఫీల్ చేయాలని, పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సీల్డ్ ప్యాకెట్ పోస్ట్ ఆఫీస్ లో సంబంధిత సిఎస్, డివో, పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు.

**విద్యార్థులకు సూచనలు....**


విద్యార్థులు ఒకరోజు ముందే మీ హాల్ టికెట్ పై పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలని, పరీక్ష జరిగే ప్రతిరోజు విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎవరూ కూడా సెల్ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ తదితర ఎలక్ట్రిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని, ప్రతిరోజు హాల్ టికెట్ మినహా ఎటువంటి కాగితాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదన్నారు. విద్యార్థులు ఎవరూ కూడా మీ పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రానికి రాకూడదని, పెన్నులు, పెన్సిల్, స్కేల్ లాంటివి ఎవరివి వారే తెచ్చుకోవాలని, పరీక్షా సమయంలో ప్రక్కన విద్యార్థులను అడిగి ఇబ్బంది పెట్టకూడదన్నారు. కన్నాయిగూడెం మండలంలోని విద్యార్థులకు ఏటూరునాగారం వెళ్ళుటకు ఉదయం 7:30 నిమిషాలకు ఆర్టీసీ బస్సు ప్రత్యేకంగా నడపబడుతుందని, తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి విద్యార్థులకు బస్టాండ్ నుండి 8 నుండి 8:30 మధ్యలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందన్నారు. విద్యార్థులు మొదటి రోజు ఎటువంటి హడావుడి, ఫోబియాకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచిస్తూ విద్యార్థులందరికి ఆయన ఆల్‌ది బెస్ట్ చెప్పారు.


## రాజీవ్ యువ వికాస్ పథకంలో.. అవకాశం కల్పించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 19(నినాదం న్యూస్):** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అర్హులైన అగ్రవర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో అవకాశం కల్పించాలని రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అర్హులైన అగ్రవర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువత కూడా ఈ పథకంలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని కేవలం కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అగ్రవర్ణ కులాల్లోని పేదలకు కూడా అవకాశం కలిపిస్తే పేద నిరుగ్యోగ యువతకు కూడా ఉపాధి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. లేదంటే గత పది రోజుల క్రితం హైదరాబాదులో చంద్రశేఖర్ రెడ్డి అనే యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో భార్యతో సహా ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఉద్యోగాలు లేక ఉన్న నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలోకి వెళ్ళే అవకాశం ఉందని తెలిపారు. అగ్రవర్ణ కులాల్లో ఉన్న పేదలకు కూడా అవకాశం కల్పించే విధంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో నాయకులు అనుమాండ్ల వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి పాలమాకుల వెంకటరెడ్డి, రాజబాబు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోతే రాఘవరెడ్డి, చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, కొమ్మిడి మల్లారెడ్డి, పుప్పిరెడ్డి బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.. యువజనోత్సవాలు





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి19(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం యువజనోత్సవాలు (2024-25) ఘనంగా నిర్వహించారు.నెహ్రూ యువ కేంద్రం ఆదిలాబాదు వారి ఆధ్వర్యంలో ఈ యువజనోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాగజ్‌నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో రాణించాలని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన యువతలో ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీయవచ్చని తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మినరసింహం, ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.కనకయ్య, అధ్యాపకులు డి.జనార్ధన్,ఎం.రాజేశ్వర్, ఇ.శారద, టి.దత్తాత్రేయ, ఎస్.వెంకటేశ్వర్లు, డా.వి.దేవేందర్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి.సురేష్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి19( నినాదం న్యూస్):** ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతి రూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాల రాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతం త్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకో వాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యువతను చాలా ముఖ్య మైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభిం చిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరొ నలుగురికి సహాయం చేయాలని అన్నారు. మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధి కంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపం చం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచన లు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయ కున్ని ఎంపిక చేయాలని అన్నారు.వాస్తవాలకు అనుగు ణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనంఇతరుల కోసం ఏం చేస్తామ నే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శ కంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవిత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ కాటి అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వసు, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గుర్తింపు తేవాలి



**ఖమ్మం మార్చి19 (నినాదం న్యూస్ )** పదో తరగతి పరీక్షల్లో అత్యధికంగా ఉత్తీర్ణత విద్యార్థులు సాధించి మీ పాఠశాలకు గుర్తింపు తేవాలని ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఖమ్మం నగర పరిధిలోని పాండురంగ పురంలోని 2, 4, డివిజన్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదోతర గతి చదువుతున్న పిల్లలకు డాక్టర్ గొంగుర వెంకటేశ్వర్లు, ల యిన్స్ క్లబ్ డా.బొల్లి శ్రీనివాస్ రావు వారి సహాయంతో స్టడీ చేర్స్ ను సుమారు 70 మంది పిల్లలకు హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త అందజేశారు. ఈ కా ర్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమలత ,స్టేట్ రాజేష్ శమైర్పేట్ , డా.సాయి గౌతమ్, రంజిత్ పగిండ్ల,డివిజన్ యూత్ నాయ కులు జక్కుల రాజేష్, వేముల శ్రావణ్, జిలకర సురేష్, బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనే శ్రీశ్రీ, వీరేష్ సంతోష్ , రమేష్, హానిఫ్ పాషా, కొండల్ రావు , శేఖర్ యువత పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పెంపు పట్ల హర్షం



**దమ్మపేట, మార్చి 19(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు యర్రగొర్ల రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే కులగణన చేపడతా మని ఇచ్చిన హామీని నెరవేర్చడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక రచించి కులగణన నిర్వహించడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ నియామకంతో బీసీల రిజర్వేషన్ పెంపుకు బాటలు వేశారన్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అటు అసెంబ్లీ శాసనమండలిలో ఆమోదం తెలపడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు, స్థానిక శాసన సభ్యులు ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రముఖ వ్యాపారులు ప్రత్యేక పూజలు



**ఆళ్లపల్లి, మార్చి 19 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ గుడి వద్ద ప్రముఖ వ్యాపార వర్గాలు భారతి ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అభయాంజనేయ కమిటీ గౌరవ అధ్యక్షులు, విరాళాల సేకరణ కర్త, గౌరిశెట్టి శ్రీనివాసరావు సతీమణి విజయ లలిత, భారతమ్మ, నాగభూషణ రావులు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. అనంతరం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి వారి ప్రతిష్ట విగ్రహానికి సింధూరం వేసి పవిత్ర ప్రకృతి పూలమాలలతో అలంకరించి, హనుమాన్ చాలీసా పారాయణముతో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందని, సాయంత్రం సంధ్యావేళలో పూజలను చేస్తూ, మండలంలో ప్రజలందరూ ఐకమత్యం, సుఖసంతోషాలతో అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలోజు ముత్యమాచారి సౌందర్య, వల్లాల ఉమ నాగేశ్వరరావుచారి, సిరినోముల శ్రీనివాస రావు పద్మావతి, భవాని నరేష్, బత్తిని శ్రీధర్, బోడకుంట బిక్షం చిట్టెమ్మ, మండలోజు సదానందాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస్ అర్హులైన నిరుద్యోగులందరికీ వర్తిస్తుంది

**- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ**



**ఖమ్మం, మార్చి19( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస పథకం అర్హులైన నిరుద్యోగులు అందరికీ వర్తిస్తుందని, ఈ పథకాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకు మార్చ్ 25వ తేదీన ఢిల్లీలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,జిల్లా మరియు అసెంబ్లీ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని అన్నారు, ఐదు లక్షల మందిరి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి 5 వేల మందికి 6 వేల కోట్లు,ఈనెల15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కటే రోజున 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 11,000 కోట్ల రూపాయలు కేటాయించడం దేశ చరిత్ర లోనే చారిత్రాత్మమైన దన్నారు. రెసిడెన్షియ ల్ పాఠశాలలలోచదివే విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే సంస్థల్లో పని చేసే విధంగా ఎదుగుతారన్నారు.. నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ జన కాంగ్రెస్ నాయకులు వేజెల్ల సాయి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కష్టలా క్రాంతి , యువజన కాంగ్రెస్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు చిలకపెల్లి కిరణ్ , యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇజ్జ గాని సత్యం, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, పాలేరు నియో జకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమేష్, కూసుమంచి మండల అధ్యక్షుడు వినయ్, ముదిగొండ మండల అధ్యక్షుడు నాగరాజు, కొం జర్ల మండల యువత అధ్యక్షుడు వడ్డబోయిన ముత్తారం ,మద్ది రాజారెడ్డి, గార్ల సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల సదనం ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**ఖమ్మం, మార్చి19( నినాదం న్యూస్ ):** మన పిల్లలకు స్వంత ఇంటిని ఆధునీకరణ చేస్తున్నామనే మంచి మనస్సుతో అధికారులు నాణ్యతతో పనులు పూర్తి చేసి బాలల సదనం సుందరీకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాలు, గ్రీనరీ, వాల్ పెయింట్, అదనపు వసతుల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాలల సదనంలోని స్థలంలో ఉన్న పగిలిన బండలను తొలగించి భూమి చదును చేయాలని, అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, సీసా గేమ్స్, షటిల్ కోర్ట్ వంటి వి విధ ఆటలు అడుకునే సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.బాలల సదనంలో మొక్కలను నాటి గ్రీనరీ పెంపొందించాలని, ఉన్న పెద్ద చెట్ల ను అలాగే వుంచి వాటితో మంచి నీడ ఉన్నం దున చిన్న, చిన్న ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లల బట్టలను ఆర వేసేందుకు లెటెస్ట్ యాంగర్స్ లైన్, ఓపెన్ సిమెంట్ బల్లలను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, మొదటి అంతస్తు మెట్లకు ఇరువైపులా పటిష్టమైన రైడింగ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. భవనం రూమ్ లలో గోడలపై ఆకర్షణీయమైన వాల్ పెయింటింగ్స్, పిల్లలకు సంతోషం కలిగించే బొమ్మలతో చిత్రాలు ఉండే విధంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్, రఘునాధంపాలెంలో నూతనంగా నిర్మించే బాలల రక్షణ భవనం, ఓల్డ్ ఏజ్ హోం భవనాలకు అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, రఘునాధ పాలెం మండల తహసీల్దార్ జి. విలసన్స్, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలి



**ఖమ్మం మార్చి19( నినాదం న్యూస్ ):** ఆందోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రా యాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు.

మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు.మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమం రూపొందించామని అన్నారు.గత 4 నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు. ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించా లని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవడానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు. అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- **శాఖల సమన్వయంతో నిర్వాసితులకు న్యాయం చేస్తూ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**
- **మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి19( నినాదం న్యూస్):** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికా రులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మా ణానికి సంబంధించి సేకరిం చాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పాఠశాలగా ఎంపికైన జగ్గారం ఎంపీపీఎస్ పాఠశాల

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న హెచ్ఎం పుష్ప కుమారి**



**దమ్మపేట, మార్చి 19(నినాదం న్యూస్):** ఇటీవల నిర్వహించిన మండల స్థాయి బాల మేళా పోటీలలో జగ్గారం ఎంపీపీఎస్ పాఠశాల మండలంలోనే ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడంతో పాఠశాల హెచ్ఎం సున్నం కుమారిని అభినందిస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ శాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందించారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు చదువులో విద్యార్థులు అన్ని సామర్థ్యాలు కలిగి విద్యలోని మెలుకువలు నేర్చుకొని ఫలితాలు సాధించడంతో పాటు ఎఫ్ఎల్ఎం కార్యక్రమంలో ముందుండి క్రమశిక్షణ మరియు పరిశుభ్రత నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభాపాటవాలు సాధించినందుకు గాను ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు సున్నం కుమారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మండలంలోనే ఉత్తమ పాఠశాలగా జగ్గారం పాఠశాల ఎంపికైనందుకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ హెచ్ఎం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ కీసరి లక్ష్మి, సోయం శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ

**మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు**



**దమ్మపేట, మార్చి 19(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పట్వారిగూడెం, అంకంపాలెం పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 21 నుండి జరిగే పరీక్షల నిమ్మితం మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దెందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ ఎంతగానో కృషి చేస్తున్నరని, ఈ క్రమంలో శుక్రవారం నుండి జరిగే పదో తరగతి పరీక్షలో కష్టపడి చదివి వందకు వంద శాతం మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్ కు పునాది పదవ తరగతి కాబట్టి బాగా రాసి రాబోవు రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులతో మాజీ జడ్పీటీసీ పైడి ను ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు హెచ్ఎం లు కీసరి లక్ష్మి, శారద, మెచ్చు వెంకటేశ్వరరావు, టీచర్స్ లక్ష్మణ్ రావు, సురేష్, హరిప్రసాద్, నాగమణి, మురళీధర్ రెడ్డి, రామారావు, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## బాలమేల సదస్సులో ఉత్తమ పాఠశాల ఎంపిక పారదర్శకంగానే జరిగిందా?


**- విద్యార్థుల ప్రతిభతో పాటు పాఠశాల మౌలిక వసతులు పరిగణించాలి**

**- ఎస్ఎంసి చైర్మన్ పూణేం లక్ష్మణ్**




**ఆళ్లపల్లి మార్చి 19 నినాదం న్యూస్ :** జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాలమేల కార్యక్రమం లో మండల ఉత్తమ పాఠశాల ఎంపిక పారదర్శకంగా జరగలేదని లక్ష్మీపురం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పూనెం లక్ష్మన్ అన్నారు. బుధవారం లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...మంగళవారం పాత కొత్తగూడెం నందు కలెక్టర్ ఆదేశాల మేరకు బాలమేళా సదస్సు ఏర్పాటుచేసి మండలంలో ఉత్తమ పాఠశాలగా వలసల్లను ఎంపిక చేయడం జరిగిందని, ఎటువంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ ప్రహరీ లేకపోయినప్పటికీ ఆ పాఠశాలను ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీపురం గ్రామ పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో పాటు నూటికి నూరు శాతం ఉన్నప్పటికీ పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేయకపోవడం చాలా బాధాకరమన్నారు.ఉత్తమ పాఠశాల అనగా 1-5 తరగతులు ఉండాలని పాఠశాలలో అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని విద్యార్థుల ప్రతిభ బాగుండాలని పాఠశాలలో పూల మొక్కలు చెట్లు కిచెన్ గార్డెన్, బాత్రూమ్స్ పరిశుభ్రంగా ఉండాలని పాఠశాల చూడడానికి ఆహ్లాదకరంగా ఉండాలని అలా ఉంటేనే పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపిక జరుగుతుంది కానీ దానికి విరుద్ధంగా పైన చెప్పినటువంటి ఎటువంటి వసతులు లేనప్పటికీ వలసల్ల పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఏ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని అన్నారు పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులు లేవు పాఠశాలలో మొక్కలు లేవు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లాంటివి ఏమీ లేవు బాత్రూమ్స్ సక్రమంగా లేవు సరైన పాఠశాల బోర్డు లేదు కూడా లేవు అదేవిధంగా అన్ని మౌలిక సదుపాయాలు ఆ పాఠశాలకు లేవు అటువంటి పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేయడం. అన్ని వసతులు ఉన్న పాఠశాలలను పక్కన పెట్టేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. కనీసం కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలలో మొక్కలు సంరక్షించాలని ఉన్న ఆదేశాలకు విరుద్ధంగా కనీసం మొక్కలు కూడా లేని పాఠశాల ను ఉత్తమ పాఠశాలగా చెప్పటం దానికి అనుగుణంగా నివేదికలు పంపినటువంటి వారికే తెలియాలి అన్నారు. ఇప్పటికైనా పాఠశాలలలో నిబద్ధతతో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు ప్రోత్సహించే విధంగా అధికారులు ఉండాలని దాని ద్వారా ఉపాధ్యాయులు మరింత చాకచక్యంగా వారి వృత్తి పట్ల విద్యార్థుల భవిష్యత్తు పట్ల మరింత శ్రద్ధ చూపిస్తారని అన్నారు.

## యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,మార్చి 19(నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యూఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

## ఇసుక రవాణా కోసం డీడీలు చెల్లించాలి

### -మరిపెడ ఎమ్మార్వో సైదులు



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 19(నినాదం న్యూస్):** మరిపెడ మండలంలో ప్రభుత్వం ద్వారా శాంక్షన్ అయినా సిసి రోడ్లకు ఇసుక ఎంత అవసరమో సంబంధిత అధికారి డిఈ కు సమాచారం అందించాలని,అలాగే పర్మిషన్ తీసుకొని గ్రామాలలో కొత్త గా ఇల్లు నిర్మించుకునేవారు గ్రామ పంచాయతీ కార్యదర్శికు సమాచారం అందించి డీడీలు చెల్లించి కూపన్లు పొందాలని మరిపెడ తాసిల్దార్ సైదులు అన్నారు.. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న మరిపెడ తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు..

## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 19 (నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపల్ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంత రావు అధ్యక్షతన 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే స్పెషల్ టెస్టులు, గ్రాండ్ టెస్ట్, ఓఎంఆర్ విధానంలో ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా రాసి ఉన్నారని,ఈ అనుభవంతో ఫైనల్ ఎగ్జామ్స్ కూడా బాగా రాసి 100% ఉత్తీర్ణులవుతారని అన్నారు. పరీక్షలలో విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు. పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ సమావేశానికి విచ్చేసిన రేపల్లె యాదయ్య శాంతినికేతన్ పాఠశాల అధిపతి మరియు మరిపెడ మాజీ ఉపాధ్యాయులు మరిపెడ పాఠశాలకు 7000 రూపాయల ఖరీదైన 10 కుర్చీలను బహుకరించారు. అలాగే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు మరియు ఏ కళాశాలలో చదివితే ఆ కళాశాలకు సంబంధించిన యూనిఫామ్ అందజేస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారి దాతృత్వాన్ని ప్రశంసించి, శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తగు సూచనలు, సలహాలు అందజేశారు.అలాగే విద్యార్థులకు హాల్ టికెట్ మరియు ఎగ్జామినేషన్ కిట్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్ ,స్వప్న, శౌరి ,రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు సారయ్య, సురేష్, జహెదా, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పూలే మహాజన సంఘం

## మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చింత వెంకన్న



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 19(నినాదం న్యూస్):** తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,రెండు రాష్ట్రాల,అంబేద్కర్ పూలే మహా జన సంఘం ఫౌండర్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష లుగా చింత వెంకన్న ను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది.చింతవెంకన్న అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,రెండు రాష్ట్రాల ఫౌండర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర,అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, కి కృతజ్ఞతలు తెలుపుతూ మహనీయుల ఆలోచన విధానంతో మహబూబాబాద్ జిల్లాలోని, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ,ల అందరిని కలుపుకొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా భారత రాజ్యాంగంలో పొందపరిచిన చట్టాలను ప్రజలకు తెలియజేసే దిశగా రాజ్యాధికారం వైపు అడుగులేస్తానాని ,అంబేద్కర్ పూలే మహాజన సంఘం(ఏపీఎంఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న అన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 19 (నినాదం న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాటారం మండలంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాదిగ జాతి గర్వించే శుభపరిణామమని మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు సంబరాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్ పాల్గొన్నారు.

## భక్తుల ఇంటికే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు


### - వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ వరంగల్ టూ డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటికే భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్టు వరంగల్ -2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు ములుగు బస్టాండ్ కార్గో లాజిస్టిక్స్ ఆఫీస్, బస్టాండ్ కంట్రోలర్ బి. మోహన్ 90596 62555 బుక్ చేసుకుని రూ.151లు చెల్లించి బుకింగ్ రసీదు తీసుకోవాలన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముని ఆశీస్సులు పొందాలని ఆమె కోరారు. తలంబ్రాల బుకింగ్ కోసం బి.మోహన్ 90596 62555 సంప్రదించాలని ఆమె కోరారు.

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం హర్షనీయం

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అంగిరేకుల నాగభూషణం



**చింతపల్లి, మార్చి 19 ( నినాదం న్యూస్):** బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీ వంగా ఆమోదం పొందడం హర్షనీయ మని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. బుధ వారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఎస్ సి ఉపకులాల వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు ద్వారా బిసిలకు స్థానిక సంస్థలు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేయడం అభినందనీయమన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లుప్రవేశపెట్టడం చారిత్రాత్మకమనీ, అన్నారు.పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ హరినాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ మండలం కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్, మాజీ కోపషన్ జాంగిర్, రీయాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటనర్సింహా రెడ్డి, పూరషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## కష్టాన్ని గౌరవించేలా సాహిత్యం ఉండాలి

- కవిత్వంతో లక్షలాదిమంది ప్రభావితం
- వీరనాగు శతకం సామాజిక శతకంగా చరిత్రలో నిలుస్తుంది
- పుస్తకావిష్కరణ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 19 (నినాదం న్యూస్)** కవిత్వంతో లక్షలాది మంది ప్రభావితం అవుతారని, కష్టాన్ని గౌరవించేవిధంగా సాహిత్యం ఉండాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలోని దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుద్ధారం గ్రామానికి చెందిన రవి రచించిన వీరనాగు శతకం పుస్తకావిష్కరణ సభ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వీరనాగు శతకంను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కొండ్ర రవి చిన్న వయసులో గ్రామీణ ప్రజల జీవన విధానం, సామాజిక అసమానతలను, జీవకోటికి ప్రాణమైన నీళ్లను సాహిత్యంగా తీసుకొని వీరనాగు శతకం రచించడం అభినందనీయమని అన్నారు. చిన్ననాటి నుండి తాను పెరిగిన పరిస్థితులను, గ్రామీణ ప్రజల కష్టాలను క్లుప్తంగా చూస్తూ ఒకనాడు వర్షంపై ఆధారపడే వ్యవసాయాన్ని చూసి చలించిపోయిన నేను అపర భగీరథ ప్రయత్నంతో కృష్ణ జలాలు తీసుకొచ్చిన వైనాన్ని రవి వివరించారని కొనియాడారు. వీరనాగు శతకం సామాజిక శతకంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సాధారణంగా ఆవిష్కరణలు సాధారణ స్థితిలో జరుగుతాయని కానీ ఈరోజు తాను పుట్టిపెరిగిన గ్రామం, ప్రజల మధ్యన ఆవిష్కరించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమానికి వనపట్ల సుబ్బయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిఖామణి, మధిర మల్లమ్మ, కవులు, రచయితలు, సంపాదకులు సంధ్య, ప్రభుత్వ సిటికళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వర రావు, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు డాక్టర్ కె.వీరయ్య, విప్లవ్, అనంతోజు మోహన్ కృష్ణ, రామ్మూర్తి, భరద్వాజ అమర్ నాథ్, కందికొండ మోహన్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాఠశాల పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. వనపర్తికి చెందిన నిదిత, తులసి విద్యార్థినిలు కూచిపూడి నాట్యం చేశారు. దప్పు లక్ష్మణ్ కళాబృందంతో ఆటపాట నిర్వహించారు

## పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**నర్సంపేట, మార్చి 19(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పెద్ది మాట్లాడా రు.పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ రైతులకు నీళ్ళివటంలో లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో దేవాదుల లోపబూయిష్టంగా ఉండే కేసీఆర్ గారు వచ్చిన తర్వాత తుపాకుల గూడెం వద్ద 6 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా సమ్మక్క సాగర్ బ్యారేజి నిర్మించి,ప్రణాళికలు రచించా రన్నారు.నీటి నిల్వలున్నా పంటలెండుకెండుతున్నాయో మంత్రులు సమాదానం చేయాలి.మంత్రులు,కాంగ్రెస్ నేతలు అవగాహన లేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. సమృద్ధిగా నీటినిల్వలుంటే నీరు లేదని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటన్నారు.60 వేల ఎకరాల్లో పంటలెండాయి,రైతులకు నష్టపరిహారాన్ని డిమాండ్ చేస్తున్నారు..దాని నుండి దృష్టి మరల్చేందుకే డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. మోటర్లు ప్రారంభించాకే ఇక్కడనుండి వెల్తామని ప్రగల్బాలు పలికిన ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి దొంగల్లా పారిపోయార న్నారు.ఏ మొహం పెట్టుకుని మళ్ళీ వరంగల్ కు వస్తారో సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. దేవాదు.మేయింటెనెన్స్ ప్రతీ ఏటా 7 కోట్లు ఖర్చు అవుతుందని, కాంట్రాక్టర్ 20% కమీషన్ ఇవ్వనన్నందుకు బిల్లులు విడుదల చేయలేదన్నారు. సదరు కాంట్రాక్టర్ వాళ్ల టీమ్ సమ్మె చేస్తేనే నేడు ఈ దుస్థితని, ఇది కాంగ్రెస్ పాపమే నన్నారు.ప్రాజెక్ట్ నిర్వాహణలో కాంగ్రెస్ వైఫల్యం చెందందాన్నారు. సమ్మక్కసాగర్ బ్యారెజ్ నిండా నీళ్ళున్నా ఎందుకు నీళ్ళవ్వలేదని ,పంటలెందుకు ఎండగొట్టారో ని గ్గుంటే ప్రెస్ మీట్ పెట్టి సమాదానం చెప్పాలన్నారు. 12 నియోజకవర్గాల్లో 2 లక్షల ఎకరాల్లో పంట ఎండే పరిస్థితిని కాంగ్రెస్ తీసుకువచ్చిందన్నారు.

## ఉజ్వల భవిష్యత్‌కు విద్య ఎంతో అవసరం

- జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ్



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 19(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ విద్యార్థులకు ఫ్యాడ్లు లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలన,ఉన్నత చదువులు చదవాలంటే పదవ తరగతి లో మంచి మార్కులు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు బాటలాగా ఉంటుందని అన్నారు. కష్టపడి చదివిస్తున తల్లితండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా, సమయపాలన పాటించి చదువుపై దృష్టి సాధించాలని కోరడం జరిగింది.చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తాయని,అలాగే వ్యాపార రంగంలో రాణించవచ్చు అన్నారు.సమాజానికి ఎంతో మంచి పని చేయవచ్చు, ఇలాంటి మంచి కార్యక్రమం చేయాలంటే అందరూ ముందుకు రారు చదువు విలువ ఏమిటో నాకు తెలుసు కాబట్టి నేను మీకు సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నిర్మల,వారితో పాటు ఉపాధ్యాయులు మధు , వెంకట్,అనిల్ కుమార్,వెంకన్న, వీరారం గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర యాదగిరి,యువ నాయకులు పాల్గొన్నారు

## విద్యా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి


- ఎంఈఓ పాశం సంజీవరెడ్డి



**మహాముత్తారం, మార్చి 19 (నినాదంన్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి అన్నారు. మహాముత్తారం మండలంలోని అన్ని కాంప్లెక్స్ ప్రాథమిక ప్రాథమి కోన్నత పాఠశాలల ప్రధానోపధ్యాయులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. వర్క్ బుక్స్ పూర్తి చేయాలని సిసిఈ ద్వారా సిలబస్ పూర్తి చేయాలని పిల్లలందరూ తగిన విధంగా ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యా సామర్ధ్యాల పెంపుకు కృషి చేస్తూ మండలాన్ని జిల్లాలో ప్రగతి పథంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీనాజీపేట ప్రధానోపాధ్యాయులు సుమలత, మహా ముత్తారం ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్, రిసోర్స్ పర్సన్స్ రవి నాయక్, హన్మంత్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిరమిల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్పీ రావుల గిరిధర్ కు బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తాం
- వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ



**వనపర్తి ప్రతినిధి, మార్చి 19 (నినాదం న్యూస్) :** బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పై తప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వారిపై, గ్రూపు అడ్మిన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ మీడియాతో మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గత 15 ఏళ్లుగా బీసీ ఉద్యమంతో పాటు అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.2010 లో ప్రభుత్వ టీచర్లకు అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష, 2012 లో బీసీ సబ్ ప్లాన్ అమలుకై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ దీక్ష చేపట్టడం, 2019 లో కేజిబివి పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిరవదిక దీక్ష చేపట్టడం,2022 లో ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరుతూ దేవరకద్ర నియోజకవర్గంలో 21 రోజులపాటు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం, కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని కొత్తకోటలో ఆమరణ దీక్ష చేపట్టడం, కానాయపల్లి నుండి వనపర్తి వరకు పాదయాత్ర చేయడం చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమాలపై ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయడం, ఎక్సైజ్, సివిల్ సప్లయ్, బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారుల అవినీతిపై, పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం అగ్నిప్రమాద నిందితులను పట్టుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వంటి అనేక అంశాలపై నిరంతరం స్పందిస్తూ పోరాటం చేస్తున్నారన్నారు.తాజాగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్, మండల కేంద్రాల్లో మార్చి 9 న మదనాపూర్ నుంచి మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టారన్నారు. మార్చి 11 న పెబ్బేరులో మార్నింగ్ వాక్ చేస్తున్న సందర్భంగా స్థానిక ప్రజలు పెబ్బేరు ఎస్సై అరాచకాలను రాచాల దృష్టికి తీసుకువస్తే వాటిపై బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో మార్చి 12 న డీజీపీకి ఫిర్యాదు చేశామన్నారు.ఇది మనసులో పెట్టుకుని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పట్టణానికి చెందిన నర్సింహారెడ్డితో ఉద్దేశపూర్వ కంగా ఫిర్యాదు తీసుకుని మార్చి 15 న 11 మందిపై అక్రమంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు.రాచాలపైతప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వారిపై, గ్రూపు అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరామన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఖమ్మం X రోడ్డు బ్రాంచి (21198) కోదాడ- సూర్యాపేట జిల్లా-508 206, టి.యస్., Email: sbi.21198@sbi.co.in**

**అనుబంధం – IV-A** [నిబంధన 8(6) అంశాలు చూడండి]

**స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన**

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం X రోడ్డు బ్రాంచి (21198), కోదాడ, సూర్యాపేట జిల్లా అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.09.04.2025 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడుననీ, రుణగ్రస్తులను శ్రీ బంగారయ్య ఉప్పాడ, తండ్రి: పైడితల్లి, హోమ్ లోన్ అకౌంట్ నెం: 62212903807 నుంచి రుణదాతకు బకాయిపడిన మొత్తం అగు ది.20-06-2022 నాటికి రూ.6,09,998/- (అక్షరాల ఆరు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + జమకూడని వడ్డీ + భవిష్య వడ్డీ + అదనపు ఖర్చులు మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ-వేలం యొక్క తేది : 09-04-2025, సమయం : ఉ॥ 11-00 గం॥ల నుండి మ॥ 12-00 గం॥ల వరకు; రిజర్వుధర : రూ.5,80,000/-; ధరావత్తు : రూ.58,000/- EMD స్వీకరించుటకు ఆఖరు తేది మరియు సమయం : తేది.07-04-2025 సా॥ 3-00 గం॥ వరకు.

**ఆస్తి యొక్క షెడ్యూలు / స్థిరాస్తుల వివరములు**

(కోదాడ యస్ఆర్ఓ నందు 14-12-2011 తేదీగల దస్తావేజు నెం.8859/2011 ద్వారా శ్రీ బంగారయ్య ఉప్పాడ, తండ్రి: పైడితల్లి కి చెందిన ఆస్తి) సూర్యాపేట జిల్లా, కోదాడ, న్యూ మసీదు లైను, బ్లాక్ నెం.3, కోదాడ మునిసిపాలిటీ & రెవెన్యూ, సర్వే నెం.157 మరియు 158/^B, మునిసిపల్‌నెం.3-25/2/1 నందు నిర్మించిన రాయల్ రెసిడెన్సీ మూడవ అంతస్తులో 730 చ॥అ॥ నిర్మాణపు ఏరియాలోని (కామన్ ఏరియాతో కలపుకొని) ఫినిష్డ్ ఫ్లాట్ నెం.303 మరియు సరిసమానమైన అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 20.00 చ॥గ॥ (మొత్తం 1284 చ॥గ॥లలో) గల స్థలముతో సహా యావత్తు. ఫ్లాట్ నెం.303కు హద్దులు: ఉత్తరం: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము; తూర్పు: వరండా; పడమర : శూన్యాకాశము. అపార్ట్‌మెంట్‌కు హద్దులు: ఉత్తరం: యస్‌కె.జానిమియా మరియు యస్‌కె.మదర్ సాహెబ్ యొక్క ఇల్లు; దక్షిణం: గేర రజని యొక్క ఇల్లు; తూర్పు: 24-0 అ॥ రోడ్డు; పడమర : యస్‌కె.ఫక్రుద్దీన్ యొక్క ఇల్లు.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రొవైడ్ చేయబడిన లింక్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : www.sbi.co.in వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ను చూడగలరు.

ఆసక్తిగల అభ్యర్థులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం X రోడ్డు బ్రాంచి (21198), అధీకృత అధికారి (జె.వీరాస్వామి) సంప్రదించవలసిన నెం: 9705927698 మరియు మెస్సర్స్ సూర్యా అసోసియేట్స్ (రిసొల్యూషన్ ఏజెన్సీ) మొబైల్ నెం : 9505558809 & 99496 51 302 వారిని సంప్రదించి ది.24-03-2025 నుండి ది.07-04-2025 వరకు అన్ని పనిదినములలో పని గంటలు ఉ॥ 10-00 గం॥ల నుండి సా॥ 4-00 గం॥ల వరకు ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

ప్రదేశము : కోదాడ
తేది : 19-03-2025

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## నిజాన్ని వెలికితీసి దోషులను కఠినంగా శిక్షిస్తాం

### -ఐజి సత్యనారాయణ



**నూతనకల్ మార్చి 19(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మిర్యాల గ్రామపంచాయతీలో ఈనెల 17న సోమవారం హత్య చేయబడిన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్( 65) హత్య చేసిన నిందితులను సమగ్ర దర్యాప్తు చేసి కఠినంగా శిక్షిస్తామని బుధవారం ఐజి సత్యనారాయణ అన్నారు. మృతుని భార్య జయమ్మ తో మాట్లాడిన అనంతరం..ఐజి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామంలో ఒక పెద్ద మనిషిగా ఉన్నటువంటి చక్రయ పై విచక్షరాహితంగా దాడి చేసి చక్రయ్యను హత్య చేయడం జరిగిందని, మృతుని భార్య జయమ్మ,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 19 మంది కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. హత్యకు ప్రోత్సహించిన ముగ్గురు అల్లుళ్ళు ఉప్పలయ్య, లింగయ్య, వెంకన్న కనుకటి, నరేష్, శ్రావణ్ తో పాటు ఈ హత్య పథకం ప్రకారం దారుణ హత్య చేయడం జరిగిందని పోలీస్ శాఖ, ప్రభుత్వం న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అసత్య ఆరోపణలు, రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారి పోయే నీచమైన సంస్కృతి తగదన్నారు. పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారికి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, అలానే జిల్లా ఎస్పీ నరసింహ నేతృత్వంలో ఐదు టీం పర్యవేక్షణ చేస్తుందని, మరో రెండు రోజుల్లో నిందితులను పట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రవి, సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ మహేంద్రనాథ్, తదితరులు ఉన్నారు.

## బీసీ రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టు

- బీసీ బిల్లు కలను సాకారం చేసిన సీఎంకు కృతజ్ఞతలు
- తెలంగాణ బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్



**కోదాడ,మార్చి 19(నినాదం న్యూస్):** బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన, బీసీలకు రా వాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చా లని సిఫార్సు చేసినప్పటికీ ఏ ప్రభుత్వమూ ముందుకు రాకపోవడం శోచనీయమన్నా రు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొ ని. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారాని కి చేరువ కావడానికి ఈ నిర్ణయం మొదటి మెట్టులా భావించాలన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చేసి తదుపరి కార్యాచరణ కోసం కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నట్లుగా కాకుండా, బిసీ బిల్లుకు చట్టబద్ధత రావాలంటే బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి. ఆర్టికల్ 31 (సీ) ప్రకారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తేనే బిల్లు షెడ్యూల్ 9 లో చేరి చట్ట బద్ధత వస్తుందని ఆ దిశవైపుగా రాష్ట్ర ప్ర భుత్వం అన్ని పక్షాలను కలుపుకొని పోయి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల పై ఒత్తిడి తేవాలన్నారు.

# ముగిసిన తైబజార్ వేలం పాట

- టెండర్ దక్కించుకున్న గబ్బిలాలపేట వాసి



**జవహర్‌నగర్, మార్చి 19 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి తై బజార్ వేలంపాటను బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించారు. వేలంలో అత్యధిక ధర పాడి కొత్త కొండ వేణు టెండర్ దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ వసంత వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేలంపాటను సజావుగా నిర్వహించామని ఈ వేలం పాటలో గబ్బిలాల పేట నివాసి కొత్తకొండ వేణు అత్యధిక ధర పాడి 10 లక్షలకు కాంట్రాక్టును దక్కించుకున్నట్లు తెలిపారు. వేలంపాట అనంతరం నూతన టెండర్ దారు కొత్తకొండ వేణు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి తై బజార్ రుసుములు వసూలు చేస్తామని, మున్సిపల్ నియమ నిబంధనల మేరకు వ్యవహరిస్తామని తెలిపారు. అనంతరము నూతన టెండర్ దారునికి మున్సిపల్ కమిషనర్, మేనేజర్, ఆర్వో అభినందన తెలిపారు. అనంతరం నూతన టెండర్ దారునికి స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# దశబ్దాల కల నెరవేర్చిన సీఎం

- పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 19 (నినాదం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటివరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాటా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే కృష్ణ, శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, నర్సింగరావు, సుధాకర్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులకు శుభాకాంక్షల వెల్లువ



**జవహర్‌నగర్, మార్చి 19 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులకు జవహర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఆయన నివాసంలో వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో మల్లారెడ్డి నివాసంలో కలిసి పూలమాలతో సత్కరించి బీఆర్ఎస్ నాయకులు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి, మేకలలితయాదవ్, సంగీతారాజశేఖర్, ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జవహర్ నగర్ ఉద్యమకారుల అధ్యక్షుడు సుధాకరాచారి. నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, బాలస్వామి, నర్సింహ, మంజుల, కేతమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.


# విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు

- ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 19 (నినాదం న్యూస్):** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రోకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించకపోవడం నగరవాసులను తీవ్రంగా అవమానించడమే అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్ఎన్ డి పి, ఎస్.ఆర్.డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉన్నదన్నారు.తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు అనేది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వివరించారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన కార్యవర్గం



**అల్వాల్, మార్చి 19 (నినాదం న్యూస్):** మానవ హక్కుల సంఘం హెడ్ ఆఫీస్ న్యూ ఢిల్లీ నుంచి మేడ్చల్ మల్కాజిగిరి 2025-26 కమిటీని ప్రకటించిందని అధ్యక్షుడు చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ తెలిపారు, అధ్యక్షుడిగా చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ, పోషకుడు నరహరిరావు న్యాయవాది, సలహాదారుడు- నర్సింగ్ రాజ్ రిటైర్డ్ టీచర్, ప్రధాన కార్యదర్శిగా రితీష్ రాజ్,సంయుక్త కార్యదర్శులుగా గజానంద్ , రాజ్ కుమార్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రాహుల్ , కె.విష్ణు వర్ధన్ రెడ్డు,ప్రెస్ సెక్రటరీ హరీష శ్రీ కృష్ణ , పి.శరణ్ కుమార్, కార్యాలయ కార్యదర్శిదుర్గా ప్రసాద్ వి. నిహారిక,రిపోర్టింగ్ అధికారి- పి. నరేందర్ సింగ్, న్యాయ సలహాదారు కరుణాకర్ న్యాయవాది, ని నియమించారు.అధ్యక్షుడు డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ మీడియా సమావేశం లో మాట్లాడుతు, కొత్తగ ఎంపికయిన సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజల సమస్య పరిష్కారానికి జాతీయ మానవ హక్కుల సంఘం కృషిచేస్తుందని, వాటిని ప్రభుత్వ సంస్థలు, అధికారుల దృష్టికి తెచ్చే సమస్యలు పరిష్కారం అయ్యేలా బాధితులకు అండగా ఉంటామని, కనీస న్యాయానికి నోచుకోక అవమానాలతో బతుకు వెళ్లదీస్తున్న నిరుపేదలకు జాతీయ మానవ హక్కుల సంఘం అండగా నిలుస్తున్నదని డాక్టర్ ప్రదీప్ తెలిపారు.మానవ హక్కులకు సంబంధించిన ఫిర్యాదులను కమిటీ దృష్టికి తేస్కొస్తే మేము వెంట ఉండి సమస్యలను పరిష్కరిస్తాము అని తెలిపారు.

# రిజర్వేషన్ల పెంపు నిర్ణయం చారిత్రాత్మకం

- రెండు బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం సంతోషకరం
- ఈ బిల్లులకు సహకరించిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం
- నీలం మధు ముదిరాజ్
- రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**జిన్నారం / పటాన్‌చెరు మార్చి 19 (నినాదం న్యూస్):** ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అగ్రనేతలు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.

# బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- అసెంబ్లీలో బీసీ బిల్లుకు చట్టబద్ధత, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం హర్షణీయం
- జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, మార్చి 19 (నినాదం న్యూస్):** బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, అసెంబ్లీలో బీసీ బిల్లుకు చట్టబద్ధత, ఎస్సీ వరీగకరణకు ఆమెదం తెలపడం హర్షణీయమని కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం, రూ. 3.04లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మార్చితే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో బంగారు తెలంగాణగా సహకారం అవుతుందని ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా అమలు చేస్తుందని ప్రతిపక్షాలు ఓర్వలేకే ప్రభుత్వం పై బురదల్లే ప్రయత్నం చేస్తున్నాయని తెలంగాణ సమాజం గమనస్తుందని అన్నారు. యువ వికాసంతో యువకులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్ర నిలుస్తుంది అని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను మరో మణిహారంల తీర్చిదిద్దుతారని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, లావణ్య సతీస్ గౌడ్, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, నాయకం భాస్కర్, రమేష్ చారి, దయాకర చారి, నర్సింలు, మంజుల, అనంతలక్ష్మి, సునీత, రజిత గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**అల్వాల్, మార్చి 19(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల వరముగా మారిందని మల్కాజ్గిరి నియోజకవర్గం శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పేదల పక్షపాత్రి అని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ కెసిఆర్ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక రకంగా లబ్ది చేకూరిందని అన్నారు. నిరుపేదలు ఎంతో ధైర్యంగా తలెత్తుకొని జీవిస్తున్నారని అందుకు తాను ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సుకన్య, 37,000. నాగేష్ కు 18,000 చెక్కుల పత్రాలను అందించేశారు. టిఆర్ఎస్ నాయకులు అరుణ్ పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 19 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ పరిధిలోని వివిధ చర్చిలకు మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చర్చి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగా రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కొడంగల్, మార్చి 19 (నినాదం న్యూస్):** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ తాండ నుంచి ఎక్కచెరువు తాండ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన బిటీరోడ్డు నిర్మాణ పనులు స్థానిక కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్ ప్రారంభించారు.ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరిందనీ,స్థానికులు ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, తార్యనాయక్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కబంధ హస్తాల్లో వ్యవసాయ రంగం కుదేలు

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహులు



**జవహర్‌నగర్, మార్చి 19 (నినాదం న్యూస్):** కార్పొరేట్ కబంధ హస్తాల్లో దేశ వ్యవసాయ రంగం కుదేలవుతుందని కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని. దేశంలో రైతు ఆత్మహత్యలు నానాటికి పెరుగుతున్న పట్టించుకున్న పాపానపోలేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ దుయ్యబట్టారు. జవహర్ నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్నగర్ జిల్లా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25, 26, 27న నిజామాబాద్లో నిర్వహించే రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిమ్మల నర్సింహులు. తోటపల్లి శంకర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని రైతులే సూపర్ మార్కెట్లకు వెళ్లి బియ్యం కొనుకునే దుస్థితికి దిగజారుతుందంటే దేశంలో వ్యవసాయం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయని కార్పొరేట్ శక్తుల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. రైతు ఆత్మహత్యలు పెరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చలనం లేకుండా ఉండటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, వెంకటయ్య, రాజేశ్వరి, శ్యామల, లత, ఐలయ్య, వెంకటరమణ, కుమార్, రాము చారి, లింగయ్య ,శ్రీనివాస్ నాయక్, రవితేజ ,పద్మ, అనసూయ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మార్చి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇందిరాగాంధీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**అల్వాల్, మార్చి 19 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించుట ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించుటకు యువతకు రాజీవ్ వికాస్ పథకం అసెంబ్లీలో ఆమోద తెలిపినందుకు గాను కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.దేశంలోనే కులగనన చేసి బీసీలకు 42% ఆమోదం తెలిపిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ప్రశంసలు కురిపించారు. మూడు బిల్లులకు ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సి ఎల్ యాదగిరి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, లక్ష్మి కాంత్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, అల్వాల్ సర్కిల్ అధ్యక్షురాలు వీనస్ మేరీ, పద్మ, లావణ్య, గాయత్రి, శశికళ ,రమాదేవి ,విజయ, నిర్మల, లక్ష్మి, జ్యోతి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న కడ్తాల్‌కు హరీష్‌రావు రాక



**మహేశ్వరం, మార్చి 19 (నినాదం న్యూస్):** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ రెండో తారీఖున కడ్తాల్ మండలానికి రావాలని ఆహ్వానించారు. ఏప్రిల్ 2న సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్ మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించాలని కోరారు. దానితోపాటు ముద్విన్ గ్రామపంచాయతీలో ఒక పేద కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించబడిన నూతన గృహాన్ని ప్రారంభించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హరీష్ రావు ఏప్రిల్ 2న తప్పకుండా కడ్తాల్ మండలానికి వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య, నరేష్, సాబీర్, అంజి, గోపాల్, వెంకటయ్య పాల్గొన్నారు.

# రాములు గౌడ్‌ను కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు



**చేవెళ్ల, మార్చి19(నినాదం న్యూస్):** బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా నూతనంగా ఎన్నుకోబడ్డ రాములు గౌడ్ ను ఆయన నివాసంలో చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి వాసుదేవ్ కన్నా శంకర్పల్లి మున్సిపల్ బిజెపి ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి న్యాయవాది చెగురి ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి భార్గవ రెడ్డి , జయసింహ రెడ్డి ,దండు రామ్ మోహన్, ప్రవీణ్, గాజులగూడెం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ సంచలనాత్మక నిర్ణయం

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అంబరాన్నింటిన సంబరాలు
- కాంగ్రెస్ నేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆనాడు ఇచ్చిన హామీ మేరకు నేడు రేవంత్ రెడ్డి సర్కార్ బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మోత్కుల గూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్‌కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహారించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షుడు పరశురామారావు మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం రెడ్డి సతీష్ రెడ్డి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రావికంటి రాజు పొన్నగంటి రాము దేశిని సదానందం ఎలగందుల శ్రీహరి పాల్గొన్నారు.

## ఏమైంది ప్రతి ఏడాది బిసిలకు 20 వేల కోట్ల హామీ

- కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను మరిచిపోయిన ముఖ్యమంత్రి
- గుంజపడుగు హరిప్రసాద్ బిసి, కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు



**కరీంనగర్, మార్చి 19(నినాదం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రతి ఏడాది బిసిల సంక్షేమం కోసం ఇరవై వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తాం అని ప్రకటించి గత బడ్జెట్‌లో ఇప్పుడు నామమాత్రపు నిధులు కేటాయించి బిసిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను ముఖ్యంగా బిసిలను మోసం చేసింది. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలో వచ్చిన రోజు నుండే రకరకాల కుంటి సాకులతో ఇచ్చిన హామీలపై వెనక్కి వెళ్ళే ప్రయత్నం చేస్తుంది. ఆరు గ్యారంటీలను అమలు చెయ్యకుండా ఏవేవో కొర్రీలు పెట్టి కొన్ని పథకాలను ఎత్తేస్తుంది ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను బిసి సమాజం నమ్మి ఓట్లు వేస్తే వారిని అవకాశం వచ్చిన ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తుందని బిసి కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## మందకృష్ణ మాదిగ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**మల్యాల, మార్చి 19 (నినాదం న్యూస్)** నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు అలాగే మందకృష్ణ మాదిగ సుదీర్ఘ 30 ఏళ్ల పోరాటం ఫలితానికై బుధవారం మందకృష్ణ మాదిగ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నలువాల సంజీవ్ మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, తోడేటి బాబు, బెజ్జంకి దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గుడిసె రవి ,నక్క రాజయ్య ,బెజ్జంకి నరసయ్య ,ముప్పారపు సాగర్, రవీందర్ ,మోతుకుల నరసయ్య, నక్క అనిల్ , టైటాస్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి పూజలు



**మల్యాల, మార్చి 19 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోత్సరాణాలతో స్వాగతం పలికారు. అంజన్న సన్నిధిలో ఎన్నికల ముందు ముడుపు కట్టిన దానిని ముడుపు విప్పి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మా ట్లాడుతూ ఆంజనేయస్వామి దయతో ఎన్నికల్లో గెలిచానని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా నన్నారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు ,మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ,భోగ ప్రవీణ్ ,సంగని రవి, కేలేటి రమేష్, బొట్ల ప్రసాద్ ,పిల్లి రాజశేఖర్, కటకం హర్షవర్ధన్, మహిపాల్ రెడ్డి ,పొనుగోటి గౌతం, కోల వంశి ,గడ్డం చిన్న మల్లేశం, నీలం రవి ,డబ్బు గోవర్ధన్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## పోలీసు కమీషనర్ జైలు సందర్శన

**కరీంనగర్, మార్చి 19(నినాదం న్యూస్)** కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారంనాడు కరీంనగర్ జైలును సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలులో ఉన్న పరిశ్రమలను, అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్ , అగరుబత్తిల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయబడిన వంటశాల, క్యాంటీన్ , ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు వుండే బ్యారక్ గదులు , ఆసుపత్రి , మహిళా జైలులను సందర్శించారు. ఖైదీలతో వారు మాట్లాడారు వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును గూర్చి ఆరాదీశారు. జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు,పెట్రోల్ బంక్ ద్వారా ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినందించారు. కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని,జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి రమేష్ డిప్యూటీ జైలర్లు శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి , రమేష్ , అజయ్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ

### మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్



**జమ్మికుంట, మార్చి 19 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 100 శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం ఉదయం అడిషనల్ కలెక్టర్, జమ్మికుంట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం సంతోషకరమని ఆయన అన్నారు. పన్నుల వసూళ్లలో సహకరించిన పట్టణ ప్రముఖులకు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న, మాజీ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు, ప్రతి ఒక్కరికీ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, టీపీఓ శ్రీధర్, జే ఏ ఓ రాజశేఖర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వాణి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

# ప్రతీ యేడాది మార్చి 20న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



**కరీంనగర్, మర్చి 19(నినాదం న్యూస్)** పిచ్చుకలు ఒకనాడు పంటచేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి. నాడు గ్రామాలలోని ఇండ్ల ముంగిట ఇవి గుంపులు గుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగిరిపోవడం వంటి దృశ్యాలు సందడిగా చూడ ముచ్చటగా ఉండేవి. ఇవి దిగుడు బావులలోకి వేలాడుతూ చెట్లపై కట్టుకున్న గూళ్లు చాలా అద్భుతంగా ఉండేవి. ఇవి పూరిళ్ల చూరులలో గూళ్లు కట్టుకొని జనావాసాలతో మ మేకమై ఉండేవి. మానవుడు పెంచుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం వీటి మనుగడకు శాపంగా మారింది. సెల్ తరంగాల రేడియేషన్, కాలుష్యం కారణంగా ఇవి ప్రకృతి నుంచి కనుమరుగవుతున్నాయి. జనావాసాలతో మమేకమై జీవిస్తున్న వీటి విషయాలలో ఇవి మెత్తని పీచు వంటి వాటితో గూడు కట్టుకోవడంతో పాటు ఆ గూడులో గుడ్లను పొదగడం, నోటితో ఆహారాన్ని తెచ్చి తన పిల్లలకు అం దిస్తుంటాయి. ఆ పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరేంత వరకు జాగ్రత్తగా కాపా డుకుంటూ ఉండే దృశ్యాలు మనకు తరచూ కనిస్తూనే ఉంటాయి. పిచ్చుకలను గుర్తించిన ప్రపంచ దేశాలు ప్రతీ యేడాది మార్చి 20వ తేదిని ప్రపంచ పిచ్చుకల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయి. ఈ పిచ్చు కల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా బిళ్లను కూడా విడుదల చేసింది. జనావాసాల మధ్య నివసిస్తున్న పిచ్చుకల మను గడకు ప్రమాధ ఏర్పడితే అది మానవ మనుగడకు ఎందుకు ప్రమాదం కాదని గుర్తించిన ప్రపంచ దేశాలు ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను నాడు పిచ్చుకల మనుగడకు అవసరమైన ప్రాధాన్యత అంశాపై చర్చించి అందుకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నారు.

పిచ్చుక చిన్నదే అయినా దీన్ని బ్రతికించుకోవాలి అభివృద్ధి చెం దుతున్న సాంకేతిక జీవన విధానం వల్ల పిచ్చుకల సంఖ్య ప్రతీయేటా తగ్గుతూపోతోంది. మనిషితో కలిసి జవించే పిచ్చుక జాతి పూర్తిగా అంతరించిపోయే పరిస్థితి మరెంతో దూరం లేకపోలేదు. పిచ్చుక జాతిని రక్షించుకోకుంటే భవిష్యత్తు తరాలకు పిచ్చుక బొమ్మను చూపించి ఇది పిచ్చుక అనే పక్షి, మన ఇండ్లలోనే తిరిగేదని చెప్పాల్సిన పరిస్థితి రానుంది. అలాంటి పరిస్థితి రాకుండా ఉన్న పిచ్చుకలనైనా బ్రతికించుకుందాం.


# బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ఒక చారిత్రత్మక నిర్ణయం

### ఇల్లంతకుంటలో కాంగ్రెస్ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)** తెలంగాణలో అమలు చేసిన బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు చరిత్రత్మక నిర్ణయం అని యువ నాయకులు ఉద్యమ నేత అన్నం ప్రవీణ్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేతల చిత్రపటాలకు క్షీరాభిషే కం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేవెళ్లలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నేడు దేశంలో ఏ సర్కారు చేయని ఒక సహాసపేతమైన నిర్ణయం తెలంగాణ సర్కారు తీసుకుందని వారు అన్నారు. ఎన్నో ఏళ్లుగా దళితులు ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటాలు చేస్తున్న బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల బిల్లును ఆమోదం తెలుపుతూ అధికారిక ప్రకటన చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ఎత్తున సంబరాలు చేశారు. ఇచ్చిన మాట తప్పేది లేదని మాట ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి తీరుతుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అన్నం ప్రవీణ్ యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్ ఉపా ధ్యక్షులు గైకోటి రాజు తోడేటి మధు కార్యదర్శి గుండారపు సాయి యువ నాయకులు కార్మికుల రాజేందర్ జిల్లెల్ల సందీప్ థామ్సాని రమేష్ మారేపల్లి రమేష్ భోగం పృథ్వీరాజ్ చాతల హరీష్ రాజేందర్ రావుల వెంకటేశ్వర్ రామంచరాం చరణ్ సీనియర్ నాయకులు బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 19(నినాదం న్యూస్)** జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ హాస్టళ్లు, హోటళ్లు, ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకులను పరి శీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయ డంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపా రం చేస్తున్న వ్యాపారం చేస్తున్నవారు నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగ దారులకు అందజేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మా ట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యం లో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని అన్నారు. వీధి అమ్మకం దారులకు ఫుర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి

- అమృత 2.0లో భాగంగా 41.50 కోట్ల నిధుల మంజూరు
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువు నింపేందుకు కృషి
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల, నినాదం న్యూస్ (మార్చ్ 19):** కోరుట్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సం యుక్తంగా అమృత్ 2.0లో భాగంగా కోరుట్ల మున్సి పాలిటీకి 41. 50 కోట్లు మధ్యలో కావడం జరి గిందని దీంట్లో భాగంగా బుధవారం కోరుట్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ పట్టణ శివారులో గల శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ పైపు లైన్ ద్వారా తాళ్ల చెరువులో నీళ్ళు నింపడం కోసం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా ప్రభు త్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తుందని అందులో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహత్తిని తీర్చడం కోసం అమృత్ 2.0లో భాగంగా కోట్ల రూపాయల నీరు మంజూరు చేయడం జరిగిందని దీనిలో భాగంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా తాళ్లచెరువును నింపడం కోసం రెవెన్యూ అధికా రులు ఇరిగే షన్ అధికారులతో కలిసి సందర్శించడం జరి గిందని ఇందులో భాగంగా భూములు కోల్పో తున్న రైతులకు ఏమైనా నష్టం జరిగితే ప్రభు త్వం ద్వారా అందజేసేలా కృషి కృషి చేస్తాన న్నారు కావున రైతులు సహకరించాలని కోరారు. అలాగే రాబోయే ఎండాకాలన్ని దృష్టి లో ఉంచుకొని కోరుట్ల పట్టణం లో గల 33 వార్డులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక నిధుల ద్వారా 33 బోర్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని త్వరలోనే వేసేలా కృషి చేస్తా మన్నారు ుతూ అమృత్ 2.0లో భాగంగా చేపట్టబోయే పై పుల నిర్మాణం ద్వారా భూములు కోల్పోతున్న రైతు లకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని అంతే కాకుండా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు .కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మున్సిపల్ డిఈ ఏఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ ఏఈ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారా యణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు అన్నం అనిల్ మచ్చ కవిత మ్యాకలనర్సయ్యఎంబేరిసత్య నారా యణ పుప్పాల ప్రభాకర్ శీలం వేణు గోపాల్ సంఘ లింగంజిందంలక్ష్మీ నారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ శోగ్రాభి సదుల వెంకటస్వామి చిట్యాల లక్ష్మీనారాయణ రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్త పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**జమ్మికుంట, మార్చి 19 (నినాదం న్యూస్)** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆలయ ఈవో కందుల సుధాకర్ తో కలిసి పరిశీలించారు. భద్రాచలం తర్వాత అంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్న ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వచ్చే నెల లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున ప్రజలు సీతారాముల కల్యాణాన్ని వీక్షించడానికి వస్తారని వారందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేయడానికి అధికారులు కసరత్తు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనాల పార్కింగ్ కొరకు స్థలాలు కల్యాణ మహోత్సవం వీక్షించడానికి ఏర్పాట్లు పరిశీలించారు. త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేస్తామని అందరి సమిష్టి కృషి తోనే అది సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాణి జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్సై రాజ్‌కుమార్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ నాయకుల హర్షం

**మల్యాల ,మార్చి 19 (నినాదం న్యూస్):** అసెంబ్లీ సమావేశంలో బీసీల రిజర్వేషన్ 42 శాతం పెంపుపై అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,చిత్రపటానికి పాలభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కటకం వినయ్, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మారపల్లి లక్ష్మణ్ ,ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొక్కుల నాగభూషణం ,దూస వెంకన్న ,సంత ప్రకాష్ రెడ్డి ,ఎండి ఇమామ్ ,నేరెళ్ల శ్రావణ్ , మారంపల్లి గంగాధర్ ,బండి రవి, ముప్పారపు సాగర్, వీరభత్తిని పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

### బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్



**జమ్మికుంట, మార్చి 19 (నినాదం న్యూస్)** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విద్యా వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మొత్తం [illegible]3,04,965 కోట్లు ఉన్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం [illegible]23,108 కోట్లు (7.57%) కేటాయించడాన్ని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ తీవ్రంగా తప్పు బట్టారు."ఎన్నికల మేనిఫెస్టోలో 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఆ మాటను మరిచిపోయింది. ఈ బడ్జెట్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. వెంటనే బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే సరిపడా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థలు క్షీణిస్తుండటాన్ని ఆయన ఆగ్రహంతో విమర్శించారు. "ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి నోచుకోదా?" అంటూ ప్రశ్నించారు.విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా ప్రభుత్వ విధానం మారుతుందని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ హెచ్చరించింది. బడ్జెట్‌పై తమ నిరసనను రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తం చేయడానికి త్వరలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని రేవంత్ ప్రకటించారు.

## రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్



**కరీంనగర్, మార్చి 19(నినాదం న్యూస్)** తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యాలయంలో అత్యవసర సమావేశం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రజకులకు తీవ్ర అన్యాయం జరిగిందని రజక కార్పొరేషన్ ఉన్నప్పటికీ నిధులు కేటాయించకుండా ఎమ్మెల్యే శంకరు రజకుడైన వై కోట్లు కార్పొరేషన్కు కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రికి విన్నవిస్తానని చెప్పినప్పటికీ ప్రభుత్వం రజకులను గుర్తించలేదని గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రికి కూడా గతంలో రజక కార్పొరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని బీసీ కార్పొరేషన్ ద్వారా రజక సహకార సంఘాలకు మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని లేకపోతే భవిష్యత్తులో నిరసన కార్యక్రమాలు చేపడతామని రజక సంక్షేమ అభివృద్ధికి అనేక జీవోలు ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదని రాష్ట్రంలో రజకులను కేవలం ధోబి గట్లకే పరిమితం చేశారని రాజీవ్ యువకాశంలో భాగంగా రజక యువతను స్వయం ఉపాధి కింద అన్ని కులాలకు ఇస్తున్నట్లు కాకుండా బీసీ కార్పొరేషన్ ద్వారా షరతులు లేకుండా ఒకేసారి మూడు లక్షల కేటాయించాలని రజక యువతను ఆదుకోవాలన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర నాయకుడు రాచకొండ నరేష్ జిల్లా అధ్యక్షులు పూస్తాలజిల్లా అధ్యక్షులు పూసాల శ్రీకాంత్ మునిగంటి అశ్విన్ నేరెళ్ల లక్ష్మణ్ గుండేటి రాజు లింగంపల్లి శ్రీధర్ జంగాలపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దయతో గెలిచా.. రుణపడి ఉంటా

### బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**కరీంనగర్, మర్చి 19(నినాదం న్యూస్)** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్‌కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చుడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజామాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభించిన కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి.

# ఆదర్శనీయం గొండ్రియాల గ్రామం

## పుట్టిన ఆడబిడ్డకు ఆర్థిక భరోసా

**మన ఊరు మహాలక్ష్మి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం - వీరి ప్రయత్నం మిగతా గ్రామాలకు ఆదర్శం**

**కోదాడ,నినాదం:**

ఆడపిల్ల అంటే భారం అనుకోవడం అనాగరికం.. ఆడపిల్ల ఇంటికి అదృష్టం. ఎవరో బుద్ధి తక్కువవారు, చదువుకున్న కుసంస్కారులు తప్పితే.. ఆడబిడ్డను వద్దనుకునేవారు ఈ సమాజంలో ఉండరు. ఇంకా లింగ నిర్ధరణ పరీక్షలు చేసి ఆడపిల్లని తెలియగానే.. అబార్షన్ చేయిస్తున్నారంటే.. అంత కంటే హేయమైన చర్య ఉండ దు. అమ్మాయి పుడితే భారంగా భావించే రోజులు ఇవి. ఆడపిల్ల అని తెలిస్తే చాలు.. కడుపులో ఉండగానే చంపే ద్దామా అని చూసే దుర్మార్గులు మన సమాజంలో ఎంద రో. కానీ ఆ ప్రాంతంలో మాత్రం ఆడపిల్ల పుట్టిం దంటే పండగ చేసుకుంటున్నారు. అమ్మా యి పుడితే లక్ష్మీ దేవిలా భావిస్తుంటారు.. ఆడపిల్లల ఖర్చుల కోసం, వారి గౌరవాన్ని ఇనుమడింపజేసేందుకు, వారికి చేదోడుగా నిలిచేందుకు.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గొం(డియాలల గ్రామ ప్రజలు మన ఊరి మహాలక్ష్మి ... వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**వాలంటీర్లుగా ఏర్పడి...**

అనంతగిరి మండలం గొం(డియల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు నెల్లూరి సత్యనారాయణ ,చుంచు గురవయ్య సలహాతో గ్రామంలో యడపల్లి రామారావు, కలకొండ బుచ్చి రాములు, భట్ట వలరాజు, మాగి కనకయ్య, మెటికల నాగేశ్వరరావు, నెల్లూరు నరేష్, పోస్ట్ రమాదేవి, ఏపూరి బ్రహ్మం, ఏపూరి ముత్యాలరావు, చుంచు లక్ష్మి , ఏపూరి ఉపేందర్, ఆదిమల్ల రాంబాబు, దారెల్లి వేణు, నెల్లూరి పవన్ లు వాలంటీర్లుగా ఏర్పడి ,ఈ అమ్మలాంటి ప్రోత్సాహకానికి ముందుకొచ్చారు. ఆడపిల్ల పుడుతుందనే భయాన్ని తల్లిదండ్రుల నుంచి దూరం చేసి.. వారికి అభయమిచ్చేలా వినూత్న కార్యక్రమానికి పునుక్కున్నారు.

ఆ గ్రామనికి కోడలుగా వచ్చిన స్త్రీ ఆడపిల్లకు జన్మనిస్తే ఊరంతా ఒకొక ఇంటి నుంచి కొత్త సహాయం అందించి మొత్తం అమౌంటును వాలంటీర్లు సేకరిస్తారు. సేకరించిన అమౌంట్ను పుట్టిన పాపకు 21 వ కార్యక్రమం చేసే రోజున సేకరించిన అమౌంట్ను పోస్టు ఆఫీస్లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ను వారి తల్లిదండ్రులకు ఇస్తారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తారీఖున కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా గ్రామానికి చెందిన యడ్లపల్లి అశోక్ అనూష దంపతుల పాప యడ్లపల్లి హరిణికి 18,216 పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ డిపాజిట్ చేసి బాండ్ ను వారి తల్లిదండ్రులకు అందించారు.. కూతురు పుడితే కుటుంబం సంబురాలు చేసుకోవాలి కానీ ఆ కూతురుని ఎలా ఇంటి నుంచి బయటకు పంపిస్తామని చూడకూడదని తెలిపారు. ..

**మిగతా గ్రామాలకు ఆదర్శంగా...**

ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడంతో జిల్లా వ్యాప్తంగా ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గొం(డియల గ్రామస్తులను ప్రతి ఒక్కరు సోషల్ మీడియా వేదికగా అభినందించారు. వివిధ పత్రికలో వచ్చిన వార్తలను చూసిన చాలామంది ఇది ఒక గొప్ప కార్యక్రమం అని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆడబిడ్డలకు అండగా ఆర్థిక భరోసాను కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం గ్రామంలో ఉన్నటువంటి గ్రామస్తులే కాకుండా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావచ్చు అని ఇచ్చిన ప్రతి అమౌంట్ను తప్పనిసరిగా పుట్టిన ఆడబిడ్డకు అందేలా చర్యలు తీసుకుంటామని వాలంటీర్లు తెలిపారు. ఆడబిడ్డ ఇంటికి భారం కాదు ఆడబిడ్డ కు అండగా మేమున్నామని ముందుకు వచ్చిన గోం(డియాలా గ్రామం... నిజంగా భావితరాలకు అభినందనీయం.

# పర్పుల్ రంగు క్యాబేజీ..



క్యాబేజీని మనం తరచూ వండుకుని తింటుంటాం. క్యాబేజీ, కాలిఫ్లవర్ ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు వీటిని తినకూడదు. కానీ ఇతరులు ఎవరైనా సరే క్యాబేజీని నిరభ్యంతరంగా తినవచ్చు. క్యాబేజీలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అయితే మనకు క్యాబేజీ పలు రకాల రంగుల్లో లభిస్తుంది. మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగు క్యాబేజీని తింటుంటాం. కానీ పర్పుల్ రంగు క్యాబేజీ ఇంకా శ్రేష్టమైనదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పర్పుల్ రంగు క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలు లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని చెబుతున్నారు.

**గాయాలు మానేందుకు..** పర్పుల్ కలర్‌లో ఉండే క్యాబేజీలో అనేక విటమిన్లు ఉంటాయి. ఈ క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి సహాయ పడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్నిస్తుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా సురక్షితంగా ఉండవచ్చు. పర్పుల్ రంగు క్యాబేజీలో పొటాషియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు తరచూ ఈ క్యాబేజీని తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు.

**క్యాల్షియం..** పర్పుల్ కలర్ క్యాబేజీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటన్న వారు ఈ క్యాబేజీని తింటే త్వరగా ఎముకలు అతుక్కుంటాయి. ఈ క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్ ఉంటాయి. అందువల్లే ఈ క్యాబేజీ పర్పుల్ రంగులో ఉంటుంది. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీని తగ్గించడంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడి హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..** పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఈ క్యాబేజీలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలం సరిగ్గా బయటకు వచ్చేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే యాంథో సయనిన్స్ శరీరంలోని వాపులను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ క్యాబేజీని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుక ఇకపై మీకు ఈ క్యాబేజీ కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# అమ్మాయిలు టైట్ జీన్స్ ధరిస్తున్నారా..?

జీన్స్ దీన్ని తరచూ, మరీ బిగుతుగా ధరిస్తే కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మహిళలు ఈ సమస్యలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. అయితే సరైన జీన్స్ ఎంపిక చేసుకోవడం. దానిని సరైన విధంగా ఉపయోగించడం వల్ల ఈ ఇబ్బందులను తగ్గించుకోవచ్చు. ఇప్పుడు మనం జీన్స్ వల్ల కలిగే సమస్యల గురించి అలాగే జీన్స్ ధరించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.

**టైట్ జీన్స్ వల్ల సమస్యలు**

చర్మ సమస్యలు.. జీన్స్ టైట్ గా ఉంటే చర్మంపై ఒత్తిడి పెరుగుతుంది. దీని వల్ల చెమట బయటకు వెళ్లదు ఫలితంగా చర్మం కందిపోవడం, దద్దుర్లు రావడం, ఇతర చర్మ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తొడలు, మడమల చుట్టూ ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి.

**రక్త ప్రసరణకు ఆటంకం..**

బిగుతైన జీన్స్ వేసుకోవడం వల్ల రక్త ప్రసరణ సరిగా జరుగదు. కిందివైపు భాగాలకు తగినంత రక్తం అందకపోవడం వల్ల నడుము, తొడలు, కాళ్లలో నొప్పి, వాపులు రావచ్చు. దీర్ఘకాలంగా ఇలా ఉంటే నరాల సమస్యలు కూడా తలెత్తవచ్చు.

జీర్ణవ్యవస్థపై ప్రభావం.. ఎక్కువ టైట్‌గా ఉండే జీన్స్ కడుపుపై ఒత్తిడి పెంచి జీర్ణవ్యవస్థ పనితీరును దెబ్బతీస్తుంది. దీని వల్ల మలబద్ధకం, అజీర్తి, కడుపులో గాస్ వంటి సమస్యలు రావచ్చు. ఎక్కువ సేపు టైట్ జీన్స్ వేసుకుంటే కడుపు నొప్పి వచ్చే అవకాశమూ ఉంది.

నరాల సమస్యలు, నొప్పులు.. బిగుతైన జీన్స్ గట్టిగా నరాలపై ఒత్తిడిని పెంచుతాయి. దీని వల్ల కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావచ్చు. కొంతమందిలో కాలేయ సమస్యలు, వెన్నునొప్పి కూడా తలెత్తే అవకాశం ఉంటుంది.

**ఫంగల్ ఇన్ఫెక్షన్లు..**

బిగుతుగా ఉండే జీన్స్ వల్ల జననేంద్రియాల దగ్గర వేడిమి పెరిగి ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండే వారికి ఈ సమస్య ఎక్కువగా కనిపించవచ్చు.

**జీన్స్ ధరించడంలో జాగ్రత్తలు**

సరిగ్గా సరిపడే సైజు జీన్స్ మాత్రమే ధరించాలి. ఎక్కువ బిగుతుగా లేదా చాలా వదులుగా ఉండే



జీన్స్ అసౌకర్యంగా ఉంటాయి. ఫుల్ డే టైట్ గా ఉండే జీన్స్ ధరించాల్సి వస్తే తగినంత విరామం తీసుకోవాలి. కొంతసేపు వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిది. కాటన్ మిశ్రమం కలిగిన జీన్స్ ఎంచుకోవడం ఉత్తమం. ఇవి శరీరానికి మృదువుగా ఉంటాయి. చెమటను బయటకు పంపుతాయి. జీన్స్‌ను తరచూ శుభ్రం చేయడం చాలా ముఖ్యం. చెమటతో పాటు దుమ్ము, ధూళి పోయేలా కడిగితే చర్మ సమస్యలు తగ్గుతాయి. సరిగ్గా కూర్చోవడం అలవాటు చేసుకోవాలి. టైట్ గా ఉండే జీన్స్ ధరించినప్పుడు ఎక్కువ సమయం ఒత్తిడితో కూర్చుంటే వెన్నునొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి తగినంత నీరు తాగాలి. జీర్ణవ్యవస్థ సమస్యలను నివారించేందుకు ఇవి సహాయపడతాయి. జీన్స్ ధరించడం స్టైలిష్‌గా అనిపించినా.. కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు ఎక్కువ సమయం టైట్ గా ఉండే జీన్స్ ధరించకూడదు. సరిగ్గా సరిపోయే జీన్స్ ఎంచుకోవడం శరీరానికి నొప్పులు లేకుండా చూడడం చాలా ముఖ్యం. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్యాషన్‌ను ఎంజాయ్ చేయండి.

## మార్కెట్

# తక్కువ రిస్క్‌తో బోలెడు రాబడులు




స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడంలో అనుభవం లేని వారు చాలా మంది ప్రస్తుతం ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. ఈక్విటీల్లో సులభంగా పెట్టుబడులు పెట్టే అవకాశం దొరకడం,ఎక్కువ రాబడులు వస్తుండడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. లిక్విడిటీ సైతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇప్పటికే ఇన్వెస్ట్ చేస్తున్న వారితో పాటు కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారు సైతం కొత్త ఫండ్ల కోసం ఎదురు చూస్తుంటారు. అలాంటి వారందరికీ బిగ్ అలర్ట్. ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ సంస్థ ఎస్‌బీఐ మ్యూచవల్ ఫండ్స్ ఈసారి రెండు కొత్త ఫండ్ ఆఫర్స్ తీసుకొచ్చింది. ఆ వివరాలేంటో తెలుసుకుందాం.

బీఎస్ఈ పీఎస్‌యూ బ్యాంక్ ఈటీఎఫ్ ఎస్‌బీఐ బీఎస్ఈ పీఎస్‌యూ బ్యాంక్ ఈటీఎఫ్ పేరుతో సంస్థ న్యూ ఫండ్ ఆఫర్‌ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని సబ్‌స్క్రిప్షన్ మార్చి 17న ప్రారంభమైంది. బిడ్లు సమర్పించేందుకు మార్చి 20ని గడువుగా నిర్ణయించారు. కనీస పెట్టుబడి రూ.5,000. సబ్‌స్క్రిప్షన్ పూర్తయిన తర్వాత యూనిట్ల కేటాయింపు ఉంటుంది.

బీఎస్ఈ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్ ఎస్‌బీఐ మ్యూచవల్ ఫండ్స్ నుంచి మరో కొత్త పథకం రాబోతోంది. ఎస్‌బీఐ బీఎస్ఈ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్ పేరుతో వస్తోన్న ఈ పథకంపై మంచి అంచనాలు ఉన్నాయి. ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ మార్చి 17వ తేదీన మొదలవుతోంది. మార్చి 20వ తేదీ వరకు యూనిట్ల కొనుగోలుకు అవకాశం ఉంటుంది. ఇందులోనూ కనీస పెట్టుబడి విలువ రూ.5 వేలుగా ఉంది. ఆ తర్వాత ఎంతైనా పెట్టుబడిగా పెట్టొచ్చు.

టాటా నుంచి.. టాటా మ్యూచువల్ ఫండ్ సైతం ఈ వారం కొత్త ఫండ్‌తో అందుబాటులోకి వచ్చింది. టాటా బీఎస్ఈ క్వాలిటీ ఇండెక్స్ ఫండ్ అనే పేరుతో తీసుకొస్తున్న ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ మార్చి 17వ తేదీన మొదలైంది. ఇది మార్చి 28వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కూడా కనీస పెట్టుబడి రూ.5వేలు ఉంది.

ఆదిత్య బిర్లా నుంచి.. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ కొత్త ఫండ్ ఆఫర్ ప్రకటించింది. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ క్రిసిల్–ఐబీఎక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 9–12 నెలల డెట్ ఇండెక్స్ ఫండ్ పేరుతో దీన్ని తీసుకు వచ్చింది. ఈ ఇండెక్స్‌ను ఫండ్ ట్రాక్ చేస్తుంది. ఇది ఓపెన్ – ఎండెడ్ స్థిరమైన మెచ్యూరిటీ ఇండెక్స్ ఫండ్. కొత్త ఫండ్ ఆఫర్ మార్చి 18న ప్రారంభమై, మార్చి 20న ముగుస్తుంది. తక్కవ రిస్క్‌తో రాబడులు కోరుకునే ఇన్వెస్టర్లకు ఈ ఫండ్ అనువైనదిగా సంస్థ తెలిపింది. స్థిరమైన మెచ్యూరిటీ, 9 నుంచి 12 నెలల వరకు రోల్ డౌన్ వ్యూహంతో ఈ ఫండ్ తక్కవ వ్యవధి ఉన్న సెక్యూరిటీలు ప్రధానంగా కమర్షియల్ పేపర్స్, డిపాజిట్ సర్టిఫికెట్లు, బాండ్లపై దృష్టి పెడుతుంది. వడ్డీ రేట్ల హెచ్చు తగ్గులకు ఎక్కవ ప్రభావితం కాకుండా చూస్తుంది.

# యూపీఐ చెల్లింపులతో అదిరిపోయే ఆఫర్లు!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ముఖ్యంగా యూపీఐ చెల్లింపులకు ప్రోత్సాహకాలు కొనసాగించాలని నిర్ణయించింది. అయితే రూ. 2,000 వరకు లావాదేవీలపైనే చిరు వ్యాపారులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం రూ. 210 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మరో ఆరుదేశాలు భారత యూపీఐని గుర్తించినట్టు చెప్పారు. బుధ వారం ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం యూపీఐ చెల్లింపులపై కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి, తక్కువ విలువ గల యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, ఒక ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించింది. వాస్తవానికి, 2024–25 ఆర్థిక సంవత్సరానికి, ఒక వ్యక్తి నుండి వ్యాపారికి అంటే P2Mకి జరిగే తక్కువ విలువ గల యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల అంచనా ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి 31, 2025 వరకు అమలులో ఉంటుంది. దీన్ని మరో ఏడాది పాటు కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి ప్రభుత్వం దాదాపు రూ.1,500 కోట్లు ఖర్చు చేస్తుంది. ఈ పథకం కింద, రూ. 2,000 వరకు యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుంది. ఇది ముఖ్యంగా చిన్న వ్యాపారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వ్యాపారులు, వినియోగదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు డిజిటల్ చెల్లింపుల పరిధిని పెంచడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. చిన్న వ్యాపారులకు రూ. 2,000 వరకు యూపీఐ లావాదేవీలపై ప్రతి లావాదేవీ విలువకు 0.15 శాతం ప్రోత్సాహకం అందిచనున్నారు. అన్ని వర్గాల లావాదేవీలకు జీరో మర్చంట్ డిస్కౌంట్ రేటు ఖర్చు లేని డిజిటల్ లావాదేవీలను నిర్ధారిస్తుంది. అంగీకరించిన క్లెయిమ్ మొత్తంలో 80 శాతం మొత్తాన్ని కొనుగోలు చేసే బ్యాంకులు ప్రతి త్రైమాసికంలో ఎటువంటి షరతులు లేకుండా పంపిణీ చేస్తాయి. బ్యాంకులు సాంకేతిక క్షీణతను 0.75 శాతం కంటే తక్కువగా , సిస్టమ్ అప్‌టైమ్ 99.5 శాతం కంటే ఎక్కువగా నిర్వహించినట్లయితే మాత్రమే మిగిలిన 20 శాతం విడుదల చేయడం జరుగుతుంది. ఒక కస్టమర్ రూ. 1000 విలువైన వస్తువులను కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లింపు చేస్తే, దుకాణదారుడికి రూ. 1.5 ప్రోత్సాహకం లభిస్తుంది. దీంతో పాటు, బ్యాంకులకు ప్రోత్సాహకాలు కూడా లభిస్తాయి. బ్యాంకుల క్లెయిమ్ మొత్తంలో 80% ప్రభుత్వం వెంటనే చెల్లిస్తుంది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం,నగదు రహిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. కేంద్ర ప్రభుత్వం ప్రకారం, నేటి కాలంలో దుకాణదారులకు యూపీఐ అత్యంత సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన చెల్లింపు విధానం. మీరు దీని ద్వారా చెల్లింపు చేసినప్పుడు, డబ్బు నేరుగా మీ బ్యాంకు ఖాతాలోకి వస్తుంది.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**మార్చి 23 నుండి 48 గంటల నిరసన ప్రభుత్వ రంగ బ్యాంకులలో సిబ్బంది కొరత, ఇతర కీలక సమస్యలపై మార్చి 23 అర్ధరాత్రి నుండి మార్చి 25, 2025 అర్ధరాత్రి వరకు దేశవ్యాప్త సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యు.ఎఫ్.బి.యు) పిలుపు**



**హైదరాబాద్, (నినాదం):**

ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలలోని సిబ్బంది కొరత మరియు ఇతర కీలక సమస్యలపై మార్చి 23 అర్ధరాత్రి నుండి మార్చి 25, 2025 అర్ధరాత్రి వరకు 48 గంటల పాటు దేశవ్యాప్త సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు.ఎఫ్.బి.యు)పిలుపునిచ్చింది. బుధవారం హైదరాబాద్ నారాయణగూడలోని ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ యొక్క హైదరాబాద్ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమ్మె కు సంబంధించిన వివరాలను యు.ఎఫ్.బి.యు ప్రతినిధులు వెల్లడించారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎ.ఐ.బి.ఇ.ఎ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఎ.ఐ.బి.ఒ.సి), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ (ఎన్.సి.బి.ఇ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎ.ఐ.బి.ఒ.ఎ), బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి.ఇ.ఎఫ్.ఐ), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఐ.ఎన్.బి.ఇ.ఎఫ్), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ (ఐ.ఎన్.బి.ఒ.సి), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్ (ఎన్.ఒ.బి.డబ్ల్యూ), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్ (ఎన్.ఒ.బి.ఒ) లతో కూడిన 9 బ్యాంక్ యూనియన్లు సభ్యులుగా ఉన్న ఈ ఫోరమ్ తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నదన్నారు. ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేటు, విదేశీ, సహకార మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలోని 8 లక్షలకు పైగా ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఇది కస్టమర్ సేవలను ప్రభావితం చేస్తోందని యు.ఎఫ్.బి.యు పేర్కొంది. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, పి.ఎస్.బిలకు తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల కస్టమర్లకు సేవలు అందించడం కష్టమవుతోందని వివరించింది. 2013 నుండి 2024 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులలో 1.39 లక్షల ఉద్యోగాలు తగ్గాయని, క్లర్క్ సిబ్బంది సంఖ్య 3,98,801 నుండి 2,46,965 కి తగ్గి 1,51,835 తగ్గిందని, సబ్ స్టాఫ్ 1,53,628 నుండి 94,348 కి తగ్గి 59,280 తగ్గిందని, మొత్తం ఉద్యోగుల సంఖ్య 8,86,490

నుండి 7,46,679 కి తగ్గి 1,39,811 తగ్గిందని యు.ఎఫ్.బి.యు వెల్లడించింది. అయితే, ఇదే సమయంలో ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగుల సంఖ్య 2,29,124 నుండి 8,46,530 కి పెరిగి 6,17,406 పెరిగిందనీ వెల్లడించింది. సంతృప్తికరమైన కస్టమర్ సేవలను అందించడానికి మరియు ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించడానికి అన్ని కేడర్లలో తగినంత నియామకాలు చేపట్టాలని యు.ఎఫ్.బి.యు డిమాండ్ చేసింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ), బీమా కంపెనీలు మరియు ఐటీ రంగం వంటి వాటిలో ఇప్పటికే అమలవుతున్న వారానికి 5 రోజుల పని విధానాన్ని బ్యాంకులలో కూడా ప్రవేశపెట్టాలని యు.ఎఫ్.బి.యు కోరుతోందనీ, . ఈ ప్రతిపాదనను భారతీయ బ్యాంకులు ఒక సంవత్సరం క్రితమే ప్రభుత్వానికి సమర్పించినప్పటికీ, అది ఇంకా పెండింగ్‌లో ఉందని యు.ఎఫ్.బి.యు ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పనితీరు సమీక్ష (పెర్ఫార్మెన్స్ రివ్యూ) మరియు పి.ఎల్.ఐ మార్గదర్శకాలను రద్దు చేయాలని, ఉద్యోగుల భద్రతను కాపాడాలని, పి.ఎస్.బి లలో ఖాళీగా ఉన్న కార్మికులు/ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఎ) పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల పథకం తరహాలో గ్రాట్యుటీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని మరియు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించాలని యు.ఎఫ్.బి.యు డిమాండ్ చేస్తోందని వారు అన్నారు. రాయితీ నిబంధనలపై ఉద్యోగులు మరియు అధికారులకు ఇచ్చే సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్నును వేయకూడదని, యాజమాన్యాలు కూడా దానిని భరించాలని, ఐ.డి.బి.ఐ బ్యాంకులో ప్రభుత్వ వాటాను కనీసం 51% కొనసాగించాలని, ప్రభుత్వం (డి.ఎఫ్.ఎస్) బ్యాంకుల పాలనలో మైక్రోమేనేజ్‌మెంట్ చేయకుండా ఉద్యోగుల సేవా నిబంధనలకు సంబంధించిన నిర్ణయాలలో బహుళపక్ష సంప్రదింపులను కొనసాగించాలని, బ్యాంకింగ్ రంగంలో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయకుండా నిలిపివేయాలని, ఉద్యోగుల హక్కులను ఉల్లంఘించే కార్మిక విధానాలను రద్దు చేయాలని కూడా తాము కోరుతున్నామన్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం మరియు యాజమాన్యాలు ముందుకు రాకపోవడంతో, సమ్మె అనివార్యమైందని యు.ఎఫ్.బి.యు పేర్కొంది. ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని, అసౌకర్యానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్‌లో ఎ. ఆంజనేయ ప్రసాద్, రామ్ బాబు, కె.ఎస్. శాండిల్య, ఐ. కృష్ణ రాజు, హతార్ శంకర్, వెంకటరామయ్య, ఫణి, అర్జున్ తదితర యు.ఎఫ్.బి.యు సభ్యులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

### -మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



**సుల్తానాబాద్, మార్చి 19(నినాదం న్యూస్):** పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మున్సిపల్ చైర్ పర్స న్ గాజుల లక్ష్మి రాజమల్లు కోరారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 2 వార్డు పోచ మ్మ వీధి ప్రజలతో ఉగాది పండగనుపురస్కరించుకొని నిర్వహించే గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనా లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెం డో వార్డు మహిళలతో మాజీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ లు బోనాలు ఎత్తుకొని వాడవాడనా డప్పు చప్పులతో, భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లి తా వుకు చేరుకొని అమ్మ వారికి బోనాలు సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మా ర్కెట్ డైరెక్టర్ కందునూరి పోచయ్య,కందునూరి ముత్యా లు,కందునూరి సంజీవ్,ఆకుల కొముర య్య, దేశెట్టి లింగమూర్తి,వార్డు ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ సమయంలో మార్పు చెయ్యాలి



**మంథని మార్చి 19 (నినాదం న్యూస్):** మంథని మండల విలోచవరం గ్రామం లో ఇసుక రిచ్ సమయం మార్పు చేయాలని సోమవారం మంథని ఇన్చార్జి తహసిల్దార్ గిరి కి వినతిపత్రం అందజేశారు.వేసవి కాలం దృష్ట్యా మంథని మండలం లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ఇసుక రిచ్ రోజు ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు సమయాన్ని ప్రభుత్వం కేటాయించిగా, ఈ సమయం లోన్ లేబర్ ఇసుక లోడ్ చెయ్యవలసి వస్తుంది. కాని వేసవి ఎండలు అధికం అవుతున్న కారణంగా రాబోవు రోజుల్లో మధ్యాహ్నం లేబర్ పని చెయ్యలేని పరిస్థితి ఏర్పడి అనారోగ్యనికి గురవుతారన్నారు. కావున ఇసుక రిచ్ లో సమయం మార్పు ఉదయం 4:00 నుండి మధ్యాహ్నం 1:00 సమయం మార్పు చెయ్యాలని వినతిపత్రం లో తెలిపారు. స్పందించి ఇన్చార్జ్ తాసిల్దార్ కలెక్టర్ కు వినతిపత్రం ని బదిలీచేసి త్వరలోనే లేబర్ సమస్యని తీరుస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో లేబర్ నాయకులు నరెడ్ల రాజమల్లు, పుట్ట సంతోష్, మీసాల రాజు, కొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు 50 శాతం కేటాయించాలి

### -జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్, మార్చి 19 (నినాదం న్యూస్):** చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్వహిస్తున్న ఆల్ ఇండియా బీసీ మహిళ సదస్సులో పె ద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తా ళ్లపల్లి మనోజ్ గౌడ్ పాల్గొన్నారు. ఢిల్లీతెలంగాణ భవన్ లో జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మహిళ సదస్సు కు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ బృందం ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ ఆల్ ఇండియా బీసీ మహిళ స దస్సులో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఎంపీ ఈటెల రాజేందర్, రాజ్య సభ సభ్యులు రవిచంద్రరావు, సిపిఐ నాయకుడు అజిత్ పాషా తోపాటు పలువురు జాతీయ నాయ కులు పాల్గొని మహిళ రిజర్వేషన్ 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం బిల్లుకు సంపూర్ణ మ ద్దతు ఇస్తామని చెప్పడం జరిగిందని ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్ తెలిపారు. అలాగే తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం తీర్మానం ఆమోదించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,బీసీ చట్టాన్ని అమలు చేసి, బిల్లును పార్లమెంటుకు పంపాలని కోరారు. అలాగే బీసీలకు 42 శాతం చట్టబద్ధ త కల్పించి స్థానిక ఎన్నికలు జలపాలనికోరారు. ఈ కార్యక్ర మంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్, కూకట్ల నాగరాజు, శ్రీపతి అజయ్ గౌడ్, తో పాటు మహిళా నాయకురాలు స్వరూప తదితర మహిళ నాయకులు పాల్గొన్నా రు.

## సామాజిక తెలంగాణ మా ధ్యేయం

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 18, నినాదం న్యూస్:** లిపెద్దపల్లి జిల్లా రామగుండం నియోజవర్గం 8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. ముందుగా డప్పు కళాకారుల బృందంతో (డప్పు చప్పుల తో) అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని నిన్న అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు బీసీ వర్గాల గొంతుక రాజ్ ఠాగూర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. లిదశాబ్దాల కాలంగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని మిగతా వర్గాలకు కూడా న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తదని ప్రతి ఒక్క వర్గానికి బహుజన అందరికి అండగా కాంగ్రెస్ పార్టీ నిరుస్తుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా దృశ్య సారించి అసెంబ్లీలో తీర్మానించిన బిల్లులను పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. బలహీనవర్గాలకు అండగా అనునిత్యం నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఒక్కొక్క హామీని నెరవేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి శాసనసభ్యులకు పార్టీ నాయకత్వానికి బీసీ వర్గాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, ఐఎంటీయూసి ఉపాధ్యక్షులు శంకర్ నాయక్. స్థానిక సర్పంచ్ చాట్ల సదానందం, జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మల్లికార్జున్, యాదగిరి తిరుపతి,మెరుగు రాజేశం, కిసాన్ నాయక్, అనుము రాములు, తిరుపతి రెడ్డి, సాగర్ సారయ్య నాయక్,.ఇరికి మహేష్, మహిళా అధ్యక్షురాలు సునీతా సాంబయ్య,. భారతి, కళావతి, అజయ్ తాజా మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువవికాసం పథకం యువతకు బాసట

### -మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్వతి కిరణ్



**మంథని టౌన్ మార్చి 19 (నినాదం న్యూస్):** తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం యువతి,యువకు లకు బాసట అవుతుందని, మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్వతి కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు సహకరించిన, ఐటీ, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతి కిరణ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుందని, 3 లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు చేయడం చాలా సంతోషకర మైన విషయమని ఆయన తెలిపారు. మార్చి 17న రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచు కునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించడం చాలా సంతోషకరమన్నారు. జిల్లాలోని బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుందన్నారు.ఈ పథకం కోసం చేసుకున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటించబడుతుందని తెలిపారు.

## ఎన్‌హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

- డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్‌లో నమోదు చేయాలి
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని మార్చి 19 (నినాదం న్యూస్):** వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని ప్రాంతంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మండలం లో పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు వెంటనే అందించాలని ఆదేశించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై ఆయన చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఆయన వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనం బడ్జెట్

- యూవ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు
- తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని మార్చి 19 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గుచేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతి నెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందాన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.


## 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, మార్చి 19(నినాదం న్యూస్):** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మార్చి 21నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో ముందస్తు ఉగాది సంబరాలు



**పెద్దపల్లి,మార్చి19(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. లైఫ్ సైన్స్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ముందస్తు ఉగాది సంబరాలలో భాగంగా తెలంగాణ వంటకాల పరివార్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బీటీ బీసీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రకరకాల తెలంగాణ వంటకాలను,వీటిలో ఉన్న పోషక విలువలు మరియు మానవ శరీరానికి ఎలా ఉపయోగపడతాయో చార్ట్స్ రూపంలో చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మరియు గాయత్రీ విద్యానికేతన్ క రెస్పాండెంట్ అల్లంకి రజినీ దేవి మాట్లాడుతూ నేటి యువతరం ఇంటి ఫుడ్ ని మర్చిపోయి జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్నారని,యువతరం తప్పు త్రోవ పట్టకుండా ప్రతి ఒక్కరూ అమ్మ చేతి వంటతో ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ధాన్యం పండించిన రైతులను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని,రైతులను గౌరవించాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గాయత్రీ కళాశాల కరెస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఈ ఉగాది సంవత్సరంలో ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు
- బీసీ,ఎస్సి, రిజర్వేషన్ కేటాయింపు పై సుల్తానాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**సుల్తానాబాద్,మార్చి 19 (నినాదం న్యూస్):** బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణ యం తీసుకొని బీసీలకు 42% రిజర్వేషన్ కేటా యించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్య మైందని,దమ్మున్న ముఖ్యమంత్రి అని వ్యవసా య మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు కొని యాడారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వం లో ఏనాడుబీసీలను, ఎస్సీ రిజర్వేషన్లను, పట్టించు కోలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంట నే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ఒక బీసీలకే కాకుండా ఎస్సీలకు కూడా రిజర్వేషన్ కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు ప్రజా ప్రభుత్వం సమన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చి న హామీలు ఒక్కొక్కటిగా నెరవేస్తూ, ఆరు గ్యారెం టీలన్ని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నా రు.బీసీ రిజర్వేషన్ తో రాష్ట్రంలోని బీసీలంతా సం తోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణు లు చిలుక సతీష్, పన్నాల రాములు,ముస్యల ర వీందర్, ఆమిరిశెట్టి రాజలింగు, తిరుపతి, మీసా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.26 శాతం విద్యార్థులు హాజరు

### -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి,మార్చి19(నినాదం న్యూస్):** జిల్లాలో ఇంటర్ మొదటి సంవ త్సరం పరీక్షకు 96.26 శాతం విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ,కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఈ పరీక్షకు 4984 మంది హాజరు కావాల్సి ఉండగా,4798 మంది హాజరు కాగా,186 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,96.2 శాతం విద్యార్థులు హాజరయ్యారని,పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అడవులు, ప్లాంటేషన్ లు కాలితే పర్యావరణానికి నష్టం

### -ప్లాంటేషన్ మేనేజర్ సురేష్‌కుమార్



**చెన్నూర్ మార్చ్ 19 (నినాదం న్యూస్):** చెన్నూర్ : అడవులు, ప్లాంటేషన్ లు కాలితే చిన్న చిన్న జీవరాశులు చనిపోతాయని అంతే కాక పర్యావరణానికి ఎంతో నష్టమని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. వేసవి కాలంలో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం చెన్నూర్ మండలం లోని పొన్నారం నీలగిరి ప్లాంటేషన్ సమీపంలోని చాకే పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవులు, ప్లాంటేషన్ ల మీదుగా రాకపోకలు సాగించే వారు సిగరెట్, బీడీలు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దన్నారు. ప్లాంటేషన్, అటవీ ప్రాంతం చుట్టు పక్కల పొలాల వారు సాగు తర్వాత మిగిలిన గడ్డి, చెత్త ను తగల బెట్టి నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని, గాలులు చెలరేగిన సమయంలో ఆ మంటలు అడవుల్లోకి వెళ్లే ప్రమాదముందని, అలా చేయవద్దన్నారు. ప్రమాదవశాత్తు అటవీప్రాంతంలో మంటలు చెలరేగితే సమాచారం ఇచ్చి అడవులు పరిరక్షణకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో చాకెపల్లి గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు సారయ్య,జంపయ్య,ఫీల్డ్ సూపర్ వైజర్ శ్రీనివాస్,వాచర్ ఓదెలు, సంజీవ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం




**చెన్నూర్, మార్చి19(నినాదం న్యూస్):** పీఎం ప్రభుత్వ ఉన్నంత పాఠశాల చెన్నూర్ పాఠశాల యొక్క వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య హాజరై ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని, నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని కావున తల్లిదండ్రులందరూ ఈ విషయాన్ని గమనించి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సెక్టోరియల్ అధికారి చౌదరి మాట్లాడుతూ చెన్నూర్ ప్రభుత్వ పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉందని ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన గొప్ప పాఠశాల అని కొనియాడారు. క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు గూర్చి వివరిస్తూ విద్యార్థులందరూ ఈ సౌకర్యాలను అందిపుచ్చుకొని మంచి విద్యను అభ్యసించి గొప్ప పౌరులుగా రూపొందాలని అన్నారు. పదవతరగతి విద్యార్థులు మంచి స్ట మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుల్ హమీద్ పాఠశాల యొక్క వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు ప అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల విద్యాధికారి రాధాకృష్ణమూర్తి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పట్వర్ధన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగచందర్ రావు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

### •భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ





**మల్హర్, మార్చి 19 (నినాదం న్యూస్):** పీఎంశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం మల్హర్ మండలం ఎడ్లపల్లి పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను, ఆర్ ఓ ప్లాంటును పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనులలో నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడిఓ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ ప్రసంగమా.. రాజకీయ ప్రసంగమా.?

### •రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపాటు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 19 (నినాదం న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన వికాసాన్ని 15 నెలల కాంగ్రెస్ పాలనలో విశ్వాసం చేశారని, అసెంబ్లీ సాక్షిగా మల్లు భట్టి విక్రమార్క అబద్దాల చిట్టా చదివారని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.. ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని ఆయన గుర్తు చేశారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్ అని, అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన అని ఆయన మండిపడ్డారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయని, కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు .. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు..బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన ..నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన హితవు పలికారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

### •స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**ములుగు ప్రతినిధి, (నినాదం):** రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన చలి వేంద్రంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వడగాలులు వీస్తున్నాయని, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ప్రజల దాహార్తినీ తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల వైపు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### •ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, మార్చి 19 (నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన రథోత్సవంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాస భాస్కర్, ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పు శ్రీశైలం, గడ్డం పురుషోత్తం రెడ్డి, మునుకుంట్ల శేఖర్ గౌడ్, దొంతం నరసింహారెడ్డి, రామిని నగేష్, జంగయ్య, జగన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డుకాదు





### •పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి
### •విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

**మల్లాపూర్, మార్చి 19 (నినాదం న్యూస్):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను ఎదగాలని కానిస్టేబుల్ వుయ్యాల వెంకటేష్ గౌడ్ విద్యార్థులను కోరారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వుయ్యాల వెంకటేష్ గౌడ్ -అరుణ దంపతులు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు గర్వ పడేలా ఫలితాలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేషనల్ ఒలంపియాడ్ పరీక్షలో..

## నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**కొడంగల్, మార్చి 19 (నినాదం న్యూస్):** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ ఒలంపియాడ్ పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదవస్థానం దక్కించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు. రాష్ట్ర టాపర్ గా అభినందన, జిల్లా టాపర్‌గా అక్షిత, శిరీష, నేనాస్, భరత్, శ్రీనివాస్‌లను బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ఇన్కంటాక్స్ కమిషనర్ జీవన్ లాల్, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అమరేష్‌లు ఘనంగా సన్మానించి, మెమొంటోలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని వినతి



**కోదాడరూరల్, మార్చి19 (నినాదం న్యూస్):** మండల పరిధి కాపుగల్లు గ్రామ శివారు క్రాస్ రోడ్ వద్ద కోదాడ మేళ్లచెరువు ప్రధాన రహదారిపై కాపుగల్లు క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు జరిగే వాహనదారులు ప్రాణాలు కోల్పోయారు ప్రమాదాల నివారణకు కాపుగల్ సర్వీస్ రోడ్లను కోదాడ మీద ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని దొంతగాని అప్పారావు బుధవారం ఆర్ అండ్ బిఏఈ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా బోసు బాబు ఓర్సు గోపి ఎం సతీష్ కే వీరబాబు కే నాగరాజు కే సాయి కె వెంకటేశ్వర్లు సతీష్ పాల్గొన్నారు.

NINADAM CINEMA

### స్టార్ హీరో ప్రేమలో పడ్డ

## నిధి అగర్వాల్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫైర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా..

### - షాలినీ పాండే




'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తానంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.

## చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని

తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు.



## వరుస సినిమాలలో.. దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేతంతసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది.